www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
మంగళవారం 04 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 274 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## కృష్ణాజలాల్లో
# తెలంగాణకు తీరని అన్యాయం

- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఏపి
- తెలంగాణ నికర జలాలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్ తో సిఎం రేవంత్ భేటీ

### పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ

కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.




**న్యూఢిల్లీ,మార్చి3( వెలుతురు):** సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్

2 లో..

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

- గిర్ వణ్యప్రాణి సంరక్షణలో లయన్ సఫారీ



**గాంధీనగర్, మార్చి3 ( వెలుతురు):** ప్రధాని నరేంద్ర మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో ఉన్నారు. ప్రపంచ వణ్యప్రాణి దినోత్సవం

2 లో..

## తెలంగాణలో సిఎం మార్పు తథ్యం

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మార్పే దీనికి నిదర్శనం
- బిజెఎల్‌పి నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి3( వెలుతురు):** తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి మారారంటే.. ఇక మారేది ముఖ్యమంత్రేనని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ టీమ్ నుంచి కొత్త ఇంఛార్జిని పెట్టారన్నారు. సోమవారం ఆయన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. 'సీఎం ఛేంజ్ అనే మిషన్‌ను

2 లో..




## వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

- ఈఎన్టీ సమస్యలను ఆరోగ్య శ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం
- వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, వెలుతురు మార్చి 03:** వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగల్గడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అయితే, అటువంటి వారికి మనమంతా అండగా నిలిచి... సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎందుకంటే, ఈరోజు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని చెప్పారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా... ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5%

2 లో..

## టీపీసీసీ చీఫ్ ను కలిసిన సీపీఐ నేతలు

- తమకు ఒక ఎంఎల్ సీ ని ఇవ్వాలని వినతి పత్రాన్ని అందజేశారు



2 లో..

## చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

- బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ
- ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ



2 లో..

## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

- బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటు
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్‌ది : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):** ఎస్ఎల్‌బీసీలో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్‌పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005–2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన

2 లో..

## రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణం

- 3వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాం
- మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారాలోకేశ్ సమాధానం



**అమరావతి,మార్చి3( వెలుతురు):** రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహారీల నిర్మాణానికి రూ.3వేల కోట్లు అవసరం అవుతుందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని కాలేజీలు, స్కూళ్లలో 'ఈగల్' బృందాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల నేపథ్యంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధ్యానం ఇచ్చారు. స్కూళ్లలో ప్రహరీ నిర్మాణం, డీఎస్సీపై అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. మెగా డీఎస్సీల ద్వారా త్వరలో 16,347 పోస్టుల భర్తీ చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడను పూర్తిచేయాలంటే 3వేల కోట్లు అవుతుంది. మనబడి- మనభవిష్యత్తు, ఉపాధి హామీ కింద దశల వారీ చేపడుతాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాలలో ఈగల్ టీంలు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని కాలేజీలకు, పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్ టీచర్ మీటింగ్లో స్టార్ రేటింగ్ ఆధారంగా మౌళిక సదుపాయాలు, మంచి విద్య అందించడంలో ప్రణాళికలు వేస్తున్నాం. సాయత్రం సభ్యులతో ఓ సమావేశం పెట్టి 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. దీనికి ఓ ప్రత్యమ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం. అసంపూర్తిగా ఉన్న పనులన్ని పూర్తిచేస్తాం. 117 జీవోకు ప్రత్యమ్నాయంగా తీసుకువచ్చే జీవో

2 లో..

## గంజాయి నిర్మూలనకు విస్తృత చర్యలు

- 11వేల ఎకరాల నుంచి వంద ఎకరాలకు నియంత్రణ
- ఈగిల్ వ్యవస్థతో నిర్మూలనకు నిరంతర కృషి
- అసెంబ్లీలో వెల్లడించిన హోంమత్రి అనిత



2 లో..

## 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

- తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్‌కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## గుజరాత్‌లో ప్రధాని మోడీ పర్యటన

సందర్భంగా సోమవారం ఉదయం ప్రధాని మోదీ జునాగఢ్ జిల్లాలోని గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రానికి వెళ్లారు. అందులోభాగంగా ఆయన లయన్ సఫారీ చేశారు. ఆయనతో పాటు పలువురు మంత్రులు, అటవీశాఖ అధికారులు ఉన్నారు. భూమిపై ఉన్న అపురూపమైన జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ప్రపంచంలోని ప్రజలంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాబోయేతరాలకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి గర్వపడుతున్నట్లు పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా మోదీ ఆదివారం రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లోని జంతు సంరక్షణ, పునరావాస కేంద్రం వంతారాను, సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం సాసన్‌లోని రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహమైన సిన్హ్ సదన్‌లో బస చేశారు. సోమవారం తెల్లవారుజామున గిర్ వణ్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్నం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయమైన ససన్ గిర్‌లో నిర్వహించనున్న నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ (ఔఃచిఒ) కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఇందులో చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, వన్యప్రాణి సంరక్షణకు కృషి చేస్తున్నట్లు పలు ఎన్‌జీవోల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని ససన్‌లోని అటవీ సిబ్బందితో సంభాషించనున్నట్లు సమాచారం.ఆసియాటిక్ సింహాలను సంరక్షించే లక్ష్యంతో ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరుచేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం.. ఆసియాటిక్ సింహాలు గుజరాత్‌లోని గిర్ అడవుల్లో దాదాపు 30,000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయి.

## చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

**అమరావతి,మార్చి3( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

# టీపీసీసీ చీఫ్ ను కలిసిన సీపీఐ నేతలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**
కాంగ్రెస్ పార్టీ సీపీఐ పార్టీకి ఎన్నికల ఒప్పందం లో భాగంగా ఎమ్మెల్యేల కోటా కింద ఒక ఎంఎల్సీ ని కేటాయించాలని కోరుతూ సీపీఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎ మ్మెల్యే కునంనేని సాంబ శివ రావు ఆధ్వర్యంలో సోమ వారం నాడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు, గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ తో సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబ శివ రావు,చాడ వెంకటరెడ్డి, శ్రీనివాస్ రావు,శంకర్, బాల నర్సింహ, ఈ టీ నర్సింహలతో కూడిన బృందం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయ్యారు, ఈ సందర్భంగా వారి మధ్య ఎన్నికల నాటి పార్టీల మధ్య పొత్తు, తమ పార్టీ కి ఇస్తానన ఎంఎల్సీ లను సిపిఐ నాయకులు టీపీసీసీ చీఫ్ ను అడిగారు, అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తో సమావేశం తర్వాత తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీపీఐ పార్టీ నాయకులకు తెలిపారు, ఈ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ కు సీపీఐ నాయకులు వినతి పత్రాన్ని అందించారు, తమకు న్యాయం గా కాంగ్రెస్ పార్టీ ఒక ఎంఎల్సీ ని ఇవ్వాలని సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు,

## వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ పోస్టర్ ను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయం అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ,ఈ వ్యాధిని నియంత్రణకూ కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీ కి శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రివర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్యశ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్‌పర్సన్ సునీత కుమార్ ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుప్రతి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి పేజీ తరువాయి..)
పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ప్రాజెక్టులకు, శాశ్వత కేటాయింపులు జరిగిన తర్వాతే నికర జలాలు ఉన్నాయనేది లెక్క తేలుతుందని ఆయన వివరించారు. తెలంగాణలో గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు పూర్తయిన తర్వాత ఇతర ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ సర్కార్ ఎక్కువ నీటిని తీసుకుంటోందని, అలా తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామన్నారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్లపై తమ అభ్యంతరం తెలపగా.. తప్పకుండా జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. ‘తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం తెలిపారు. ‘బనకచర్లపై ఏపీ సర్కార్ ఎలాంటి డీపీఆర్ ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా చర్చించాం. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు అడిగాం. మొత్తం ఐదు ప్రాజెక్టులకు నిధులు కోరాం. ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పాం. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరాం. అలాగైతే మేం చర్యలు చేపడతామని చెప్పాం‘ అని ఉత్తమ్ మీడియాకు వివరించారు. నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్ తీసుకు వెళ్తున్న అధిక జలాలను ఆపాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను తాము కోరామన్నారు. కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకొని ఈ అన్యాయాన్ని ఆపాలని ఆయనకు విజ్ఞప్తి చేశామన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పామని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఏపీ నుంచి ఎటువంటి నివేదిక రాలేదని.. ఈ అంశంలో తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ద్వారా తెలంగాణకు అధిక నీరు ఇచ్చేలా సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సారక్క, సీతారామ సాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు నిధులు సైతం ఇవ్వాలని తాము అడిగాని వివరించారు. అలాగే కృష్ణా నదిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా ఇతర ప్రాజెక్టులలో టెలీ మెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అవసరమైతే.. టెలీమెట్రీల కోసం తెలంగాణ, ఆంధ్రా వాటా ఖర్చు సైతం తామే భరిస్తామని కేంద్రానికి స్పష్టం చేశామని వివరించారు. తమ ఈ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు ఇండియా ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ నుంచి తెలంగాణకు 50 ఏళ్ల పాటు దీర్ఘకాలిక వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నుంచి త్వరగా నివేదిక అందేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అయితే తెలంగాణ జల వనరుల విషయంలో కేంద్రం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, తాను.. బలమైన వాదనలు వినిపించామని తెలిపారు. కృష్ణా జలాల వివాదంలో రోజు వారీగా కేంద్రం జోక్యం చేసుకుంటుందని హామీ ఇచ్చిందని చెప్పారు. అదే విధంగా దీర్ఘకాలికంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరాన్నారు. తుమ్మడిహట్టి సమీపంలో గతంలో కాంగ్రెస్ ప్రతిపాదించి పనులు మొదలు పెట్టనున్నామ న్నారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో కూడా కేంద్రంతో చర్చించామన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు.

# తెలంగాణలో సీఎం మార్పు తథ్యం

(మొదటి పేజీ తరువాయి..)
మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారు. సీఎంను మార్చేందుకు ఆమె గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్‌లో ముఖ్యమంత్రి మార్పు ఖాయం. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యం. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పింది. మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉంది. ఒక్క మంత్రి కూడా సీఎంని ఖాతరు చేయడంలేదు‘ అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితీతోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు. సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు.తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జ్‌ని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్ట్‌లు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

## సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

(మొదటి పేజీ తరువాయి..)
చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్‌బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేండ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్‌బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేవని వెల్లడించారు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదని చెప్పారు. ఈ డ్యామేజ్ డైవర్షన్ కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# గంజాయి నిర్మూలనకు విస్తృత చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)
**అమరావతి,మార్చి3( వెలుతురు):**
గత ప్రభుత్వ హయాంలో గంజాయి సాగు, రవాణా విచ్చలవిడిగా జరిగిందని ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎపిని గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మార్చారని వాపోయారు. దీంతో యువత గంజాయి మత్తులో భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. గంజాయి నిర్మూలన కోసమే ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారిని విభాగాధిపతిగా నియమించి.. 'ఈగల్'కు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని అనిత తెలిపారు. ‘11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్‌స్పాట్‌లను గుర్తించి సాగు లేకుండా చేశాం. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలకు కౌన్సెలింగ్ చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించాం. అలా 359 కుటుంబాలు ఇప్పుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నారు. ఏపీలో గంజాయి సాగు కన్నా రవాణా ఎక్కువగా జరుగుతోంది. హోం శాఖ, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటు చేశాం. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలను ఏర్పాటు చేశాం. గంజాయి సమాచారం అందిన వెంటనే టీచర్లు, ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో డీఎడిక్షన్ సెంటర్లలో చేర్పించే ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏపీలో 44 డీఎడిక్షన్ సెంటర్లు ఉన్నాయని మంత్రి అనిత వివరించారు. గంజాయి సాగు 11 వేల ఎకరాల నుంచి 100 ఎకరాలకు వచ్చిందని, ఇంకా పూర్తి స్థాయిలో అరికడతాం అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గంజాయిని అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ గంజాయి అరికట్టడంపై దృష్టి పెట్టిందన్నారు. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని, జిల్లాల వారీగా వర్క్ షాప్స్ జరుగుతున్నాయని హోంమంత్రి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి రూపం మార్చుకుంది. డ్రై లిక్విడ్ రూపంలో గంజాయి వస్తోంది. స్కూల్స్, కాలేజీ పిల్లలు గంజాయికి బానిసలు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

(మొదటి పేజీ తరువాయి..)


## 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

చేశారు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజయవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీపడేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీయేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దాదాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్‌కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో ప్రహరీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి..)
ఆధారంగా సభ్యుల సలహాలతో ముందుకు వెళతాం. నాడు నేడుపై ఆరోపణలు వచ్చాయి, నాణ్యత లేదన్నారు. దీనిపై రిపోర్టు తీసుకుని యాక్షన్ తీసుకుంటాం’ అని మంత్రి లోకేశ్ చెప్పారు. 'రంపచోడవరం నియోజకవర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సధుపాయాలకు శాంక్షన్ చేస్తున్నాం. సీసీ టీవీలు, లైటింగ్ పాఠశాలల వద్ద ఏర్పాటు చేస్తాం. లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఏపీ కింద సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి. డిప్యూటీ సీఎం ఎలా అయితే సీఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో నాల్గవ ప్రశ్న వైసీపీ సభ్యులు అడిగారు. వారికి సమాధానం ఇస్తాను అని డిప్యూటీ స్పీకర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు. టీవీలో అయినా సభ్యులు సమాధానం చూసుకుంటారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ లో చేసిన వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రశంసించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా చక్కగా సమాధానం చెప్పారన్నారు. తన నియోజక వర్గంలో స్కూళ్ల బయట షాపుల సమస్యకు ఎమ్మెల్యేలు అందరూ భాగస్వాములు కావాలని మంత్రి బాగా చెప్పారని అన్నారు.

# కరీంనగర్ టీచర్ ఎంఎల్ సి గా మలక కొమరయ్యా గెలుపు




**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**
కరీంనగర్ టీచర్ ఎంఎల్ సి మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే తపస్ (TPUS ) బలపరిచిన బీజేపీ అభ్యర్థి మలక కొమురయ్య విజయం సాధించారు, ఈ విజయం సాధించిన తర్వాత మల్కా కొమరయ్య ను బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు ఆయన ను అభినందించారు , ఆయన టీచర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు, అయితే మల్కా కొమరయ్య తన విజయం పట్ల ఆనందాని కురిపించారు.

# అమెరికా లో ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఇంటిని సందర్శించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా కాలిఫోర్నియాలో ఉన్నారు. ఈ సందర్భంగా, పాలకుర్తి శాసనసభ్యులు శ్రీమతి యశస్విని రెడ్డి ఆహ్వానం మేరకు, మంత్రి శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికి చేరుకోగా అక్కడ, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవా, ఆరోగ్య రంగంలో ఉన్న అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాలు రాష్ట్రం మరియు ప్రవాస భారతీయుల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ0 కు అభిరుద్ధి కి సహాయ సహకారాలను అందించడానికి కృషి చేయాలని మంత్రి కోరారు .

# 3 లక్షల కోట్లతో బడ్జెట్



**హైదరాబాద్, మార్చి 3, ( వెలుతురు)**
ఈనెల 3వ వారంలో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి.. ప్రతిపాదనలు స్వీకరించారు. ఏ శాఖలో ఎలాంటి పథకాలు ఉన్నాయి.. నిధులు ఎంత అవసరం.. వంటి అంశాలపై ఓ అంచనాకు వచ్చారు.ఈసారి రాబడులపై భారీ ఆశలు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ఆదాయ లోటు వస్తే పరిస్థితి ఏంటనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనుకున్నంత మేర ఆదాయం రాలేదు. దీంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2.91 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈసారి రూ.3 లక్షల కోట్ల పైనే ఉండొచ్చని తెలుస్తోంది. ఈ వారంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అటు ఏపీ బడ్జెట్‌ను రూ.3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వం. దాదాపు తెలంగాణ బడ్జెట్ కూడా అదే స్థాయిలో ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. దాదాపు రూ.13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.6 వేల కోట్లు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా.. ఆదాయం పెంచుకునే మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది.నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకునేందుకు ప్రభుత్వం తాజాగా.. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది. దీని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. అటు కేంద్రం నుంచి కేవలం పన్నుల వాటా, ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు కేంద్రం కూడా ఈసారి బడ్జెట్‌ను గతం కంటే రూ.2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బడ్జెట్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.

# చెస్ ప్లేయర్ అభిజ్ఞా కు అభినందనలు..



అతి పిన్న వయస్సు గల వేల్పుల అభిజ్ఞా కు అభినందనలు తెలిపిన నిర్వాహకులు రవి బాబు..

**బేగంపేట వెలుతురు మార్చి 02:** రసూల్ పురలో గోల్డెన్ నైట్ వారి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ చెస్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది.. ఫస్ట్ ఇన్విటేషన్ టోర్నమెంట్ ను నిర్వహించారు తోట రవి బాబు. ఈ చెస్ టోర్నమెంట్ లో అండర్ – 7 , U- 9,U- 11, U 13, U–15 ఏజ్ గ్రూప్ పిల్లలు పాల్గొన్నారు.. బాల బాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. చెస్ ఆడడం వలన పిల్లలలో కాన్సన్ట్రేషన్ పెరుగుతుందని.. ఓర్పు సహనం అలవాడతాయని చెస్ నిర్వాహకులు తోట రవిబాబు గారు పేర్కొన్నారు. ఈ చెస్ పోటీల్లో పాల్గొన్న అతి చిన్న వయస్సు గలా వేల్పుల అభిజ్ఞా(5) కు యంగ్ చిల్డ్రన్ మెడల్ ను అభినందనపూర్వకంగా అందించారు తోట రవిబాబు..



చెస్ ఆడుతున్న పిల్లలు..




విజేతలకు బహుమతులు ఇస్తున్న రవి బాబు..

# 8న హామీలు అమలు చేయకపోతే 10వేల మహిళలు 10వేల గ్రామాల్లోకి వెళ్తారు

- కోటీమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాటెటుపోయింది..?
- మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం
- బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):**
మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు.జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామ న్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామ న్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్ దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెంటనే అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు.



## సంపాదకీయం..

# ఎన్నికల సంఘం విశ్వసనీయతపై నీలినీడలు !

ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోగలం. నేటికీ పటిష్ట మైన విధానాలు లేదా, విదులు లేకుండా పోయాయి. ఇసి అండతో బోగస్ ఓట్లు సృష్టించారని ఇటీవల బెంగాల్ సిఎం మమతా బెనర్జీ పదేపదే ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై ఇసి కూడా పెద్దగా స్పందించలేదు. పటిష్టమైన ఓటు నమోద్ కార్యక్రమం జరగడం లేదు. ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు పక్కాగా ఉంటున్నా, ఓటర్ కార్డు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఇకపోతే ఎన్నికల వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం లేదని చెప్పుకుంటున్నా..అది పెద్దగా ప్రభావం చూపే అంశం కాదు. ఎందుకంటే ఎన్నికల కమిషన్ మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే సాగుతోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, బిజెపి అధికారంలో ఉన్నా అదే జరుగుతోంది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషన్ నియామకం చూస్తే విషయం మరోమారు అర్థం చేసుకో వచ్చు. నిజానికి అప్పుడప్పుడూ సుప్రీంకోర్టు జోక్యం ద్వారా మనదేశ ప్రజాస్వామ్యం బలపడుతోంది. నిరంకుశ పాలకుల కబంధ హస్తాల్లోంచి వ్యవస్థలను రక్షించుకునే అవకాశం వస్తోంది. అయితే సుప్రీం తీర్పులను కూడా కాలరాస్తున్నాం. కోర్టులు,ధర్మాసనాలు ఇచ్చే తీర్పులను బేఖాతర్ చేస్తున్నాం. ఎన్నికల సంఘం నియామకాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన ఆదేశాలు మోడీ ప్రభుత్వం పక్కన పెట్టింది. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించకపోవడం, ఎన్నికలను సజావుగా నిర్వహించక పోవడం వంటి ఆరోపణలను ఇసి ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో సుప్రీం ధర్మాసనం రెండేళ్ల క్రితం ఇచ్చిన తీర్పు మేల్కొలుపు లాంటిది. ఏకపక్షంగా తమ ఇష్టంవచ్చిన వారిని ఎన్నికల కమిషనర్లుగా నియమించడం, వారు మోడీ కనుసన్నల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందన్న విమర్శలు ఉన్నాయి.ఈ క్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనరు,ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువ రించింది. ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్షనేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉన్న త్రిసభ్య కమిటీయే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం ఆదేశాలు ఇచ్చింది. అదే విధంగా నిరంకుశంగా వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్న పాలకులకు వార్నింగ్ లాంటిదని అంతా అనుకున్నారు. శక్తివంతమైన తుపాకీ కన్నా ఓటు చాలా శక్తివంత మైనదని ధర్మాసనం తన తీర్పులో పేర్కొన్నారు. బలహీనంగా ఉన్న వ్యక్తిని ఎన్నికల కమిషనర్‌గా నియమించలేరని కూడా ఆనాడు ధర్మాసనం వ్యాఖ్యానించింది. దేశంలోని చట్టసభలకు ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా అధికారం పొందిన ఎన్నికల సంఘం నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి. కొన్ని లోపాలు, లొసుగులు వున్నప్పటికీ ఎన్నికలను స్వేచ్ఛగా, న్యాయంగా నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతను నిరూపించుకోవాలి. అయితే ఈ తీర్పును మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇటీవల ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా కేరళ కేడర్‌కు చెందిన ఐఎఎస్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండాల్సిన కమిటీని కేంద్రం పట్టించుకోలేదు. దీనిపై మరోమారు సుప్రీంలో కేసు నడుస్తోంది. ఇది తేలాల్సి ఉంది. ఈలోగా రాజీవ్ కుమాన్ పదవీకాలం ముగియడంతో ఎంపిక అనివార్యం అయ్యింది. అయితే వ్యవస్థలను భ్రష్టు పట్టించడం అన్నది కాంగ్రెస్ జమానా నుంచే ప్రారంభం అయ్యింది. దేశాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిన కాంగ్రెస్, తదుపరి పాలకులకు బాటలు వేసింది. అయితే ఇటీవలి కాలంలో ఎన్నికల నిర్వహణలో కమిషన్ వ్యవహరిస్తున్న తీరు పలు ప్రశ్నలకు తావిస్తోంది. బరిలో నిలిచిన అన్ని పార్టీల మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల్లో ధన బలం వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన కమిషన్ తన కర్తవ్య నిర్వహణలో విఫలం కావడం క్షంతవ్యం కాదు. సుప్రీం ఆదేశాల మేరకు కమిటీ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిం చాలన్న ఆదేశాలతో పటిష్ట ఎన్నికల సంఘం నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రాలేదు. ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చన తీర్పు వ్యవస్థలను కాలరాస్తున్న వారికి గుణపాఠం కావాలి. అది బిజెపి కావచ్చు..లేదా ఇతర ప్రాంతీయ పార్టీలు కావచ్చు..ఇదో హెచ్చరికగా గుర్తించాలి. సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలన్న సూచనను స్వాగతించాల్సిందే. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ అత్యంత పారదర్శకంగా ఉండాలి. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుంది. ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా, నిజాయితీగా వ్యవహరించాల్సి ఉంది. నిజానికి ఇసి తీరు ఈ మధ్య దిగజారిందన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లో పెరుగుతున్న ధనబలం, నేరపూరిత రాజకీయాలు వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించలేక పోతున్నది. అధికారంలో ఉన్న పార్టీ అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకు ఎన్నికల కమిషన్‌ను ఒక పావుగా వాడుకోవాలని ఎప్పుడూ ప్రయత్నిస్తుంది. ఇసి స్వతంత్రంగా ఎన్నికల నిర్వహణ అన్నది కేవలం శేషన్ హయాంలో మాత్రమే జరిగింది. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల పక్రియ స్వచ్ఛతను కాపాడుకోవాల్సిన అవసరముంది. సిబిఐ అధిపతి, లోక్‌పాల్ నియామకాల తరహాలోనే సిఇసి, ఎన్నికల కమిషనర్ల నియామకం జరగాలి. పలు సందర్భాల్లో లక్షల వరకు ఓట్లు గల్లంతు అయినట్లుగా ఆరోపణలు వచ్చాయి. అనేకసార్లు అక్రమాలు, అవకతవకలు బయటపడ్డాయి. ఎన్నికల కమిషన్‌ను పూర్తి స్థాయిలో సంస్కరించి దాని సమగ్రతను కాపాడేందుకు, కేంద్ర ప్రభుత్వం, అధికార పార్టీ ప్రభావం పడకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకోవడం అవసరం. దీనితో పాటు పదవీ విరమణ చేసిన ఎన్నికల కమిషనర్లు తరువాత ప్రభుత్వ పదవుల్లో అంటే గవర్నర్లుగానో, చట్టసభల సభ్యులుగానో నియమితులు కావటాన్ని కూడా నిషేధించాలి. ఇసి నిష్పక్షపాతంగా వ్యవహరించే విధంగా చట్టాన్ని పటిష్టంగా, మరింత పారదర్శకంగా రూపొందించుకోవాలి. ఓటరు కార్డు ఉన్నా ఓట్లు గల్లంతవుతున్న తీరుకు అడ్డుకట్టు పడాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ప్రజలు కూడా స్వేచ్ఛగా తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. సరైన వ్యక్తులను ఎన్నుకుంటారు.

# బీసీ ల రామబాణం కవితక్క

### బీసీల రిజర్వేషన్ లపై తగ్గేదే లే కవితక్క

### అదరని బెదరని రక్త మది..

### బలహీన వర్గాల గొంతుక కవితమ్మ




చరిత్రలో లో సమస్యలను ధైర్యంగా ఎదుర్కుంటే ధైర్యవంతులుగా సంభోదిస్తాం..అదే దీర్ఘకాలిక లక్ష్యాలలో అసాధ్యన్ని సుసాధ్యం చేసే వాళ్ళను సాహసవంతులు అంటాం !అలా ఉద్యమాలను సమాంతరంగా రాజకీయలను నడిపి కోట్ల మంది కలలను సాకారం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాని సాధించిన యోధుడు కేసీఆర్ ..అలాంటి నాయకుడి అడుగు జాడల్లో తండ్రికి తగ్గ తనయగా తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారి కి చేదోడు వాదోడుగా ప్రజల్ని సాంస్కృతికంగా ఉద్యమ పరంగా రాజకీయంగా జాగృతి అనే సంస్థ ద్వారా ప్రజల్ని జాగృతం చేసి తండ్రి చాటు బిడ్డగా ఉన్న కవితక్క ఇప్పుడు ప్రజా పోరాటాలతో రాజకీయ ప్రత్యర్థులకు ముచ్చమటలు పట్టిస్తుంది .అంతు చిక్కని వ్యూహాలతో దీర్ఘకాలిక లక్ష్యంతో అలుపెరగని పోరాటాలతో తండ్రిని మించి దూసుకుపోతున్నది. అచ్చం తండ్రి ముఖ కవళికలతో అనర్గళ మైన వాక్చాతుర్యంతో లోతైన విశ్లేషణలతో ప్రజా సమస్యలపై గళమెత్తుతూ చంద్ర శేఖరుడు వదిలిన బాణంలా దూసుక పోతుంది.కెసిఆర్ గారిని రాజకీయంగా దెబ్బతీయాలన్న ఆలోచన తో బిజెపి ఆడిన రాజకీయ వికృత క్రీడలో ఐదు నెలలు జైలులో ఉంచినా మొక్కవోని ధైర్యంతో రాజ్యాంగ స్పూర్తి తో ప్రజాక్షేత్రంలో శివంగి లా జాతీయ పార్టీల పై విరుచుక పడుతుంది.మహిళా రిజర్వేషన్ బిల్లు పై గళమెత్తి దేశ వ్యాప్తంగా చర్చకు తెర లేపి పోరాటంతో కేంద్రం మెడలు వంచింది. అదే స్పూర్తి తో బలహీన వర్గాలకు మేమెంత ఉంటే మాకు అంత రిజర్వేషన్లు ఉద్యమానికి శ్రీకారం చుట్టి బలహీన వర్గాల గొంతుకగా పార్టీలకు అతీతంగా అతి పోరాటానికి బయలు దేరింది .గొప్ప గొప్ప ప్రయత్నాలు అని అవహేళనలతో ప్రారంభం అవుతాయి అన్నట్లుగా రాజకీయ ప్రత్యర్థులు పిచ్చి కుక్కల మాదిరిగా మహిళా అనే గౌరవం లేకుండా మొరిగినా చాలా హుందాగా ప్రజా పోరాటాలతో మూడు చెరువుల నీళ్లు తాగించింది.జైలు జీవితం తదనంతరం పడిలేచిన కెరటంలా బలహీన వర్గాల కొండంత అండగా రాజకీయ సమీక్షలు బీసీ సదస్సులు మేధావుల తో మేధో మథనం చేసి కాంగ్రెస్ బీజేపీ లకు ముచ్చెమటలు పట్టిస్తుంది.తన గురించి ఎవరు ఏం అనుకున్నా తన లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది బీసీలతో సంచార జాతుల ప్రజలతో బీసీ రిజర్వేషన్ల కై అతి పెద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వంలో కదలిక తీసుక వచ్చింది. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై మొట్టమొదట నడుం బిగించి బీసీలను ఏకం చేసి ఏళ్ల తరబడి నెరవేరని కలగా మిగిలిన బీసీ ల రిజర్వేషన్ పెంపు పై ప్రభుత్వానికి ఊపిరి ఆడకుండా చేసింది. పోరాట క్రమమే ఉద్యమకారులను బలహీనవర్గాల ప్రజలను కవితక్క కు మరింత దగ్గర చేసింది. ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం అని ప్రకటించిన అంతిమ లక్ష్యం ముద్దాడే అంత వరకు పట్టు వదలకుండా విద్య ఉద్యోగం రాజకీయ పరంగా మూడు బిల్లులు చేసి ఆమోదింప చేసే వరకు పట్టు విడవకుండా పోరాటం చేస్తా అనటంతో ఆమె దూర దృష్టికి ఏళ్ల తరబడి ఉన్న బీసీ నాయకులే నివ్వెరపోయేలా చేసింది. తండ్రి రాజకీయ వారసత్వాన్ని క్రమశిక్షణను అచ్చు గుద్దినట్టుగా వంట పట్టించుకున్న కవితక్క రాజకీయ వ్యూహాలలో మరింత రాటుదేలుతూ ప్రత్యర్థులకు కొరకరాని కొయ్యగా మారుతుంది. అంబేద్కర్ స్పూర్తితో రాజ్యాంగ విలువలు ప్రజలలోకి తీసుకవెళ్తూ దళిత యువ శక్తి రాజకీయం గా బలంగా మార్చుతుంది.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కు యువజన నాయకులకు అత్యంత అండగా ఉంటూ బలహీన వర్గాలకు రాజకీయ పురుడు పోస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా కేసీఆర్ గారి లా కవితక్క ఇమేజ్ ప్రజల గుండెల్లో నిలిచిపోతుంది. తన సమస్య పట్టుకుంటే దాని అంతు వరకు నిద్రపోని జగమొండి లా నిత్యం అలుపు లేకుండా ప్రజలతో ఉంటుంది. కేసులతో రాజకీయ వేధింపులకు గురి చేస్తున్న నాయకులకు అధికారులకు పింక్ బుక్ లో పేర్లు ఎక్కుతున్నాయని దిగ చెమటలు పట్టించింది. తెలంగాణ ఉద్యమకారులకు అక్కలా బలహీన వర్గాలకు అమ్మలా ఉనతమైన లక్ష్యంతో అంతుచిక్కని వ్యూహం తో అలుపెరగని పోరాటంతో జ్వాల లా ఎగిసిపడుతున్న కవితక్క రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించి తండ్రికి తగ్గ తనయగా చరిత్రలో నిలిచిపోతుంది.




డా. కందుల మధు
ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు
9595266666


# కార్పోరేట్లకు ఊడిగం మానాలి

- వ్యవసాయరంగం బలోపేతం ముఖ్యం
- ప్రజల కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి

**న్యూఢిల్లీ,మార్చి3( వెలుతురు):**

ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేస్తున్న విధానాల కారణంగా, పాలకులక తప్పులకు బాధ్యులు ఎవరన్నది చెప్పాలి. కార్పొరేట్ల కొమ్ము కాస్తే అది ప్రజలకు భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. అందుకే ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో మనం ముందున్నాం. ప్రపంచానికి అన్నం పెట్టే స్థాయి మనది. అది మరచి విదేశీ పెట్టుబడుల కోసం దేబిరించడం సరికాదు. కార్పోరేట్లకు చేసే మేలు వల్ల సామాజిక బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడలేరు. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పు కోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరాన్ని సరుకుగా చూడడం మొదలు పెట్టింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32 సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా మారిపోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసిందంటే పరిస్థితుల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఏర్పడిన ఆర్థిక మాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో వుండగా.... భారతదేశ ప్రభుత్వరంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రైవేటు రంగానికి కేటాయింపులు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాని ఫలితంగానే నేడు మనకు సర్వదరిద్రాలు వచ్చాయి. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచు తోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రైవేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెబుతోంది. దీనివల్ల భవిష్యత్తులో యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్ మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్న తీరు ప్రజలకు భారంగా మారుతోంది.




## అమరావతికథల సృష్టికర్త

- సత్యం శంకరమంచి జయంతి

**గుంటూరు,మార్చి3( వెలుతురు):**

అమరావతి కథల సృష్టికర్త ఆయిన సత్యం శంకరమంచి జయంతి మార్చి 3న జరుపుకుంటున్నాం. సత్యం శంకరమంచి పుట్టి ఇప్పటికి 88ఏళ్ళు పూర్తయ్యాయి. కానీ, 50ఏళ్లకే ఆయనకు నూరేళ్లు నిండాయి. నూరేళ్లే కాదు,ఎన్నేళ్ళైనా నిండుగా నిలిచివుండే అజరామరమైన అమరావతి కథలు అపురూప శిల్పాలు అని ఎందరెందరో మహామహులు పొగడ్తల పొన్నచెట్లు నాటారు. ఈ కథా సంపుటిని 1979లో రాష్ట్ర సాహిత్య అకాడెమి పురస్కారం వరించింది. శ్యామ్ బెనెగల్ వంటి దిగ్ దర్శకుడు ఈ కథలను దృశ్యమానం చేశారు. దానితో, తర్వాత తరాలకు ఈ సంపద చేరింది. అల్పాక్షరాల అనల్పార్థ రచన అన్నాడు పాల్కురికి సోమనాథుడు. ఆ సూత్రాన్ని అక్షరాలా పాటించినవాడు సత్యం శంకరమంచి. ఒక్క పేజీ నిడివిలోనే అద్భుతమైన కథాకథన శిల్పాన్ని సృజియించి, తెలుగు సాహిత్యజలధిని ఆశ్చర్యంలో ముంచివేసిన ఆధునిక రచయితను తలచుకుందాం. గుంటూరు జిల్లా అమరావతి చాపాడులో మార్చి 3వ తేదీ, 1937లో శేషమ్మ, కుటుంబరావు దంపతులకు జన్మించాడు. 1987 వ సంవత్సరం మే 21వ తేదీ నాడు, యాభైఏళ్ళ నడి వయస్సులోనే అమరపురికి వెళ్ళిపోయాడు. అన్నింటిలోకి తలమానికం అమరావతి కథలు. ఇది 100 కథల సంపుటి. ఏ కథ కూడా ఒక్క పేజీకి మించదు. ఆ చిన్న స్థలంలోనే అద్భుతమైన భవనం నిర్మించిన ఘనత ఆయన సొత్తు. అమరావతి అతనికి బాగా తెలిసిన ఊరు. గడిపిన ఊరు. గాలి పీల్చిన ఊరు. నీరు తాగిన నేల. ఎంతోమంది మనుషులను, మనసులను చూసిన ఊరు. ఆ మట్టి వాసన, ఆ జ్ఞాపకాల నుంచే కథలు అల్లాలని ఎప్పుడో సంకల్పం చేసుకున్నాడు. మస్తిష్కాన్నే పుస్తకంగా చేసుకొని, గుండె గుడిలో కొన్ని కథలు అల్లుకున్నాడు. పురాణం సుబ్రహ్మణ్యశర్మ పూనికతో, వాటిని గుండె నుంచి తీసి, అక్షరబద్ధం చేశాడు. అవి చరిత్ర సృష్టించాయి. ఇంతటి కథకుడు మన తెలుగువాడు కావడం మన భాగ్యం. ఈ కథలు చదివితే తెలుగుదనం, తెలుగు సంస్కృతి, తెలుగు భాష చేరువవుతాయి. ఇటువంటి వారి కృషి వల్ల తెలుగు ఎప్పటికీ దూరమవదనే విశ్వాసం పెరుగుతూనే ఉంటుంది.



## నూతన వధూవరులు బైరు నాగరాజు గౌడ్ దంపతులను ఆశీర్వదించిన ఓయు విద్యార్థి, సంక్షేమ సంఘం నాయకులు.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 02:** ఓయూ జేఏసీ నాయకులు బైరు నాగరాజు గౌడ్,శిరీషల వివాహము పెద్ద అంబర్ పేట మునగనూర్ లోని మల్లిఖార్జున గార్డెన్ లో జరిగిన వివాహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, తెలంగాణా విద్యార్థి,యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షులు చంద్ర మోహన్,బీసీ విద్యార్థి సంఘం ఓయు ఇన్చార్జి గోదా రవీందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ వెలుతురు మార్చి 03:**
హైదరాబాద్ జిల్లాలో తేదీ 03-03-2025న మహిళా దినోత్సవం 2025 వేడుకలు పోస్టర్ ను అనుదీప్ దుర్శెట్టి, ఐఏఎస్ కలెక్టర్ మరియు జిల్లా మ్యాజిస్ట్రేట్ కలెక్టరేట్ లో ఆవిష్కరించారు ఈ కార్యక్రమం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఇంజులరెడ్డి , సునీతజోసి, కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. తేదీ 6,7, & 8 లలో క్రీడలు మరియు సంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ శారీరక విద్య కళాశాల (ఆట స్థలంలో )జరుగును మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళలు జిల్లాలో వివిధ విభాగాలలో సమర్థవంతంగా వారి బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మహిళా చైర్పర్సన్ ఇంజులా రెడ్డి పావని డాక్టర్ సునీత జోషి డాక్టర్ అమరావతి జ్యోతి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అసిస్టెంట్ అధ్యక్షులు, ఆశన్న , ఎం.ఏ. ఖాదర్ సెక్రెటరీ, శ్రీరామ్ జాయింట్ సెక్రెటరీ. జాయింట్ సెక్రటరీ జి వెంకటరమణారెడ్డి బీసీ వెల్ఫేర్ నుండి అపర్ణ సంధ్య. నాగలక్ష్మి స్నేహాలి. ఎమ్మార్వో సునీత తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కాలేజీల పై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 03:**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో కార్పొరేట్ కాలేజీలు రూ.10 వేలు బ్యాలెన్స్ ఉన్న విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా నిరాకరిస్తున్నాయని హాల్ టికెట్లు నిరాకరించే కార్పొరేట్ కళాశాలలపై పీడీ అక్ట్ కేసులు నమోదు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఫీజు మెత్తం చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని,ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థుల హాల్ టికెట్లను కాలేజీలకు లాగిన్ ఇవ్వడం వల్ల కార్పొరేట్ కాలేజీలకు కలిసి వచ్చిందని అన్నారు. సామాన్య,మధ్యతరగతి విద్యార్థులను ఇంటర్ తో పాటు ఐఐటి,మెడిసిన్ అంటూ వల విసిరి విద్యార్థులను చేర్చుకున్న కార్పొరేట్ కాలేజీలు ఫీజుల విషయంలో రాక్షసంగా,క్రూరత్వంగా వ్యవహరిస్తునాయి.ఫీజుల ఒత్తిడితో విద్యార్థులు పరీక్షలపై సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారని ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో 10 నిమిషాల సడలింపు ఇవ్వాలి

**ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్యను కలిసిన విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 03:**



ఇంటర్మీడియట్ పరీక్షలో 10 నిమిషాల సడలింపు ఇవ్వాలని కోరుతూ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య గారిని కలిసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించమనే నిబంధన లక్షలాది మంది విద్యార్థులకు పెనుభారంగా మారునున్నదని అన్నారు.గ్రామీణ విద్యార్థులకు సకాలంలో బస్సులు నడక మెరుగైన రవాణా సదుపాయాలు లేక పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల వల్ల విద్యార్దులు సమయానికి హాజరు కాలేని పరిస్థితులు ఉంటాయని తెలిపారు.విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని పది నిమిషాలు సడలింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఓయూ జేఏసీ నాయకులు బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## "సివిల్ సర్వీసులను మొదటి ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి" అనే అంశంపై CMRCET కళాశాలలో విజయవంతంగా సెమినార్ నిర్వహణ.



**హైదరాబాద్, వెలుతురు మార్చి 03:** "సివిల్ సర్వీసులను ప్రథమ ప్రయత్నంలో ఎలా క్లియర్ చేయాలి" అనే అంశంపై మేడ్చల్ లోని CMR కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో సోమవారం విజయవంతంగా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని VINGS మీడియా , G5 మీడియా గ్రూప్ మరియు 21st Century ఐఏఎస్ అకాడమీ ద్వారా నిర్వహించారు. 21st Century ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ పి. కృష్ణ ఙప్రదీప్ విద్యార్థులతో మాట్లాడారు. ప్రధాన మంత్రి అవార్డు అందుకున్న ఐఏఎస్ అధికారి శ్రీమతి అమ్రపాలి గారి ప్రయాణాన్ని వివరిస్తూ , UPSC అభ్యర్థులకు ఆదర్శంగా నిలిచేలా సూచించారు. తనకు ఉన్న అధికారంతో ప్రజలకు తాను చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. 21st Century ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మరియు చీఫ్ మెంటార్ డా. భవాని శంకర్, IIT & IIM విద్యార్థులకే UPSC అవకాశాలు ఉంటాయని భావించడం ఒక అపోహ అని చెప్పారు. సాధారణ డిగ్రీ కళాశాలల విద్యార్థులకూ UPSC లో విజయావకాశాలు సమానంగా ఉంటాయి అని వివరించారు. UPSC ప్రశ్నలు 6వ తరగతి స్థాయి ప్రాథమిక సూత్రాల ఆధారంగా ఉంటాయి కాబట్టి, కచ్చితమైన ప్రణాళికతో ఎవరైనా సివిల్ సర్వీసులను క్లియర్ చేయగలరు అని సూచించారు. ఈ సెమినార్ లో CMR CET డైరెక్టర్ మేజర్ డా. నారాయణ చేతుల మీదుగా "సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్" పోస్టర్ ను అధికారికంగా ఆవిష్కరించారు. డా. పి. రవి కుమార్ (డీన్ – ఫ్యాకల్టీ & స్టూడెంట్ అఫైర్స్) మరియు డా. జి. దేవదాసు (డీన్ – అకడమిక్స్), ఈ సెమినార్ ద్వారా అందిన సూచనలు, మార్గదర్శనాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ. గోపాల్ రెడ్డి, CEO అభినవ్ కుమార్,డైరెక్టర్ మేజర్ డా. నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ నిట్టు శ్రీశైలం.



**వెలుతురు ఇబ్రహీంపట్నం మార్చి 02:** ఆదివారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం. ఉప్పరిగూడ గ్రామం కే.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో మా అన్నయ్య శ్రీమతి శ్రీ నిట్టు లింగమ్మ – నిట్టు దానయ్య గార్ల ఆహ్వాన మేరకు వారి ద్వితీయ కుమారుడు చి. నవీన్ కుమార్ వివాహము చి. ల. సౌ. మానస గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్. శ్రీ నిట్టు శ్రీశైలం.కుటుంబసమేతంగా రాచకొండ మైలారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం చైర్మన్. బిట్ల వెంకట్ రెడ్డి, ఇస్మాల్ ఖాన్ గూడ (మాజీ సర్పంచ్) శ్రీమతి శ్రీ గొంగళ్ల మాధవి బాలేష్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్.నిట్టు కృష్ణ, దండుమైలారం (మాజీ సర్పంచ్) రవనమోని మల్లీశ్వరి జంగయ్య, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. మంగ వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంగ ఐలేష్,సహకార బ్యాంకు డైరెక్టర్ దాసరి గణేష్, మాజీ వార్డు సభ్యుడు బొల్లం జంగయ్య యాదవ్,నిట్టు నర్సింహ, రవనమోని రాజు, మేకల శ్రీరాములు, బీర్ల రమేష్, నిట్టు జంగయ్య,పిట్టల బాలు, ఉదారి రమేష్ తదితరులు హాజరయ్యారు.

## హనుమన్ ఫిట్నస్ ఎరా సెంటర్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న హయత్ నగర్ సీఐ,కార్పొరేట ర్లు నవజీవన్ రెడ్డి , నర్సింహ రెడ్డి లు**



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 3:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మదర్ డైరీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమన్ ఫిట్నెస్ ఎరా ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హయత్ నగర్ సీఐ పల్సా నాగరాజు గౌడ్ తో పాటు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి , కొప్పుల నరసింహారెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు, అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, అలాగే ప్రతి యువత తమ భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మంచి ఆరోగ్య మరియు మంచి అలవాట్లు కలిగి ఉండాలని తెలిపారు,అనంతరం సీఐ నాగరాజు గౌడ్,కార్పోరేటర్లు నవజీవన్ రెడ్డి , నర్సింహ రెడ్డి లు ఫిట్నెస్ సెంటర్ ఫిట్నెస్ సెంటర్ లోని పరికరాలను అన్ని పరిశీలించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ శరీర సౌష్టవానికి ఆరోగ్యానికి వ్యాయామం చేయడం అందరికీ తప్పనిసరని. ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటుచేసిన హనుమంత్ ను వారు ఈ సందర్భంగా అభినందించారు, ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ,ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ , అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ,ఎర్ర ప్రేమ్ మరియు తదితరులు పాల్గొన్నారు ,

## గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 3 : చౌటుప్పల్ పట్టణంలో సోమవారం రోజున గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సమావేశం ఏర్పాటు చేయగా నూతన కార్యవర్గం, అధ్యక్షులుగా గ్యార క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా పాకం రామరాజు, ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజును ఎన్నుకున్నట్లు పత్రిక ద్వారా వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఎరుకల మల్లేశం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు .



ఉమ్మడి కరీంనగర్, నిజాంబాద్, మెదక్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించిన తపస్ బలపరిచిన బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నిట్టు శ్రీశైలం, రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, బిజెపి ఓబిసి మోర్చా తెలంగాణ, ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 03:



## జలమండలి జనరల్ మేనేజర్ ని కలిసి డివిజన్ లోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 03:**
సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మరియు ఇతర బస్తి వాసులు కాలనీవాసులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ ని కలిసి డివిజన్లోని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్సూర్, ప్రియ రాజ్, పూర్ణచందర్, జోసఫ్, బాలకిషన్, శివ ముదిరాజ్, తాజ్ ఖాన్, జైస్వాల్, సందీప్ శేఖర్, అభిషేక్, హితేష్ ఆదర్శ, చందు, మహేష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు



హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిలింగ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మైనారిటీ సీనియర్ లీడర్ జాకి మరియు హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో వారికి సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు మార్చి 03:**

## అవినీతి సబ్ రిజిస్టర్ అరెస్ట్

**నిజామాబాద్ జిల్లాలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి అధికారి**



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**
ఒక వ్యక్తి ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు కార్యాలయ అటెండర్ – ఆర్ . వెంకట్రావు ద్వారా 10 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ నిజామాబాద్ జాయింట్ రిజిస్ట్రార్ కార్యాలయ – సబ్ రిజిస్ట్రార్ – – చెన్న మాధవాణి శ్రీరామ రాజు. ఇలాంటి అవినీతి అధికారులు ఎవరూ మీకు ఇబ్బంది కల్గించే పని చేసిన వారు ఎవరైనా లంచం అడిగితే 1064 కు కచ్చితంగా కాల్ చేయండి అని ఏసీబీ అధికారులు చెప్పారు ,

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన జి హెచ్ ఎం సి అధికారి

**వెలుతురు , హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**



20 వేల రూపాయల లంచం అ తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ డీ .ఈ .ఈ క్వాలిటీ కంట్రోల్ డివిజన్– II, జిహెచ్ ఎంసీ , హైదరాబాద్ అధికారి ఏ, దశరథ క్ కాగా ఆయన ఇప్పటికే 10 వేలు లంచం తీసుకున్నాడా ఏసీబీ అధికారులు తెలిపారు,ఎవరైనా లంచం అడిగితే 1064 కు కచ్చితంగా కాల్ చేయండి ఏసీబీ అధికారులు తెలిపారు,

# ప్రభుత్వ నిబంధనలు పేదలకేనా..?

- పెద్దలు తప్పు చేస్తే శిక్షలుండవ్?, చర్యలుండవా..!
- పేదలపై రెవెన్యూ అధికారుల వైఖరీ స్పష్టం చేయాలి
- పేదలు కొనుగోలు చేసిన ప్లాట్లను అప్పగించాలి
- ఆర్డీవో, కలెక్టర్?, రెవెన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తాము
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రవీంద్రచారీ



**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 03:**
ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించే అధికారులు అందిరిపట్ల ఒకేవిధానంతో పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారీ సూచించారు. పేదలకు, పెద్దలకు వేరువేరుగా రెవెన్యూ నిబంధనలు లేవని అధికారులకు సున్నితంగా హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా హయత్?నగర్? మండల పరిధిలోని ముదిరాజ్? కాలనీలోని ప్రభుత్వానికి సంబంధించిన అస్సైన్డ్? భూములను సీపీఐ పార్టీ ఎల్బీనగర్? కన్వీనర్? సామిడి శేఖర్? రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రచారీలు కలిసి సోమవారం పర్యటించారు. అనంతరం రవీంద్రచారీ మాట్లాడుతూ... హయత్?నగర్? ఆన్మగల్? రెవెన్యూ పరిధిలోని 255 సర్వే నెంబర్లో 75 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకునేందుకు పేదలకు అసైన్డ్? చేసిందన్నారు. ఈ అసైన్డ్? భూమిని రైతులు ఆర్థిక అవసరాల కోసం పేద, మధ్య తరగతి కుటుంబాలకు 40 గజాల నుంచి 70 గజాల వరకు విక్రయాలు జరిపినట్లు తెలిపారు. ఆ పేదలకు విక్రయించిన భూమిలోకి వాళ్లను వెళ్లనివ్వకపోవడం దారుణమన్నారు. గతంలో హెచ్?ఎండీఏకి ఈ ప్రభుత్వ భూమిని అభివృద్ధి కోసం అప్పగించాలని స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధి రైతులతో చేతుల కలిపినట్లు కొనుగోలుదారులు వివరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో కొనుగోలు చేసిన పేదలను పోజిషన్?లోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారు... అదే సర్వే నెంబర్?లో మరోవైపు పెద్దలు కబ్జాలు చేసుకోని ఇండ్లు నిర్మిస్తే మౌనంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పేదలకు, పెద్దలకు రెవెన్యూ చట్టం ఒకవిధంగానే పనిచేయాలని ఘాటుగా హెచ్చరించారు. హెచ్?ఎండీఏకి అప్పగించిన భూమిని క్యాన్సల్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటికైన కాయకష్టం చేసి కొనుగోలు చేసిన పేదలకు ప్లాట్లు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ అధికారుల వ్యవహారంలో తీరు మారకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ భూ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అధికారులను సైతం వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. సుమారుగా 200 మంది పేదలు అసైన్డ్?దారుల వద్ద కొనుగోలు చేశారని, వాళ్లను ఇబ్బంది పెట్టడం సరియైన విధానం కాదని తెలిపారు. ఇదే 255 సర్వే నెంబర్?లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వివరించాలని కోరారు. పేదల పక్షపాతిగానే భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని సీపీఐ పార్టీ ఎల్బీనగర్? నియోజకవర్గం కన్వీనర్? సామిడి శేఖర్? రెడ్డి అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. అన్యాక్రంతమైతున్న వేల ఎకరాల భూమిని కాపాడటంలో రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించారు. కానీ పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం సాగించేందుకు ప్రభుత్వ భూమిలో గూడు నిర్మించుకుంటే రెవెన్యూ చట్టాలు గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని వ్యాపారులకు అప్పగిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్? చేశారు. కేవలం సాధారణ ప్రజలపై అధికారులు ప్రతాపం చూపించడం సరియైన పద్దతి కాదని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్? నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతారాజు నర్సింహ్మా, హయత్ నగర్ డివిజన్ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్ హయత్?నగర్? మండల కార్యదర్శి శ్రీదేవి సహయ కార్యదర్శులు శోభన్, అరుణ్, నియోజకవర్గ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వెలుతురు,ఎల్ బి నగర్, మార్చి 3:**



ఎల్.బి.నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీ (ఫేస్-2) లో నూతన కమ్యూనిటీ హాల్ కు సోమ వారం నాడు భూమిపూజ చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు,ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలోని సమస్యలను శాసనసభ్యుడి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటంతో కొత్త డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని,రోడ్డు వెడల్పు చేయడం, నూతన సీసీ రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను దశలవారీగా మంజూరు చేస్తామని ముందుగా డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, అనంతరం రోడ్ల విస్తరణ మరియు సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా, కాలనీలోని పార్క్‌ను త్వరలో పూర్తిచేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, జగదీష్ గౌడ్, ఆనంద్ యాదవ్, కెకెఎల్ గౌడ్, అనిల్ కుమార్, వెంకట్, కాలనీవాసులు నాగార్జున రెడ్డి, జానయ్య గౌడ్, రాజు గౌడ్, జైపాల్ రెడ్డి, సాయి, కొండల్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో లేకపోయినా అండగా ఉంటాడు..

- పేదింటి ఆడబిడ్డకు పెద్దన్నగా చిలువేరు సమ్మన్న
- వివాహానికై 50 కేజీల బియ్యం అందజేత
- నిస్వార్థ సేవ చేస్తున్న మనసున్న మంచి నాయకుడు చిలువేరు సమ్మి గౌడ్
- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరావత్ శంకర్
- కాంగ్రెస్ నాయకులు నునావత్ లక్ష్మణ్



**కేసముద్రం వెలుతురు మార్చి 03:**
కేసముద్రం మండలం భవాని గడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని శివశంకర్ నగర్ లో బండారి స్వప్న-సంపత్(లేటు) ల కూతురు అనూష వివాహము చేయుటకు ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ధరావత్ శంకర్,కాంగ్రెస్ నాయకులు నూనావత్ లక్ష్మణ్ లు చిలువేరు సమ్మి గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఆ పేదింటి ఆడ బిడ్డ వివాహానికి ఒక అన్నగా తను అందుబాటులో లేకున్నా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యుల తో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్,కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ కేసముద్రం మండలంలో నిరుపేదలు ఆపదలో ఉన్నారని తెలిసిన, లేదా ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్న వారి దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి నిస్వార్థమైన సేవా గుణంతో తాను చేస్తున్న సేవలు అభినంద నీయమని ఇలాంటి వ్యక్తులే సమాజానికి కావలసినవారు అని, వారికి మా తరఫున మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్,రవి,నునావత్ జలంధర్,నీలం సురేష్, జల్లె వెంకటేష్,బండారి సంతోష్,జల్లే యాకయ్య,సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ఎంపి గోపాల వెంకట్ రెడ్డి కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చేయూత

- రూ 5,వేలు ఆర్థిక సహాయం అందజేత
- వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం వెలుతురు మార్చి 03:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామంలో గ్రామీణ వైద్యుడు ఆర్ఎంపి గోపాల వెంకటరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి సమ్మి గౌడ్ క్లాస్ మెంట్ కావడంతో వారితోపాటు కలిసి డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ 5000/-(ఐదు వేలు )ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. .. మండల కేంద్రంలోని నిరుపేదలకు, కులమతాలకతీతంగా నిస్వార్థమైన సేవలందిస్తూ పేదల పక్షాన అండగా నిలుస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్ కుమార్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, మునిష్ గౌడ్,తండ మహేష్,అశోక్,శ్రీనివాస్, చారి,ఐలయ్య,సురేష్, రెడ్డి,నాగరాజు,మురళి, దీపక్,శ్రీను,అరవింద్, సాయి తదితరులు పాల్గొన్నారు..



## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా మోటార్ సేల్స్, సర్వీసింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 03:**
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం వలిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చౌటుప్పల్ మోటార్స్ సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఆదివారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితోస్వశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు మోగుదల రమేష్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాసరెడ్డి, బాబా షరీఫ్, బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, సందగల్ల సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, మాధగోని శేఖర్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఎండీ హన్ను బాయి, నెలపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, మాచర్ల సంతోష్, వీరమల్ల సత్తయ్య, చింతల సాయిలు, సిలివేరు శ్రీశైలం, సిలివేరు నరసింహ, మలిగే మల్లేశం, రావుల స్వామి, దేప రాజు, నిర్వాహకుడు మేడి నరేష్, గుండు రాజు, గుండు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- మహాలింగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 3**
22సంవత్సరాల తర్వాత జీవితంలో స్థిరపడి ఒకే వేదికపై అందరూ చిన్ననాటి తరగతిగది చిలిపి చేష్టలను నెమరు వేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దోబీపేట్ (మహాలింగాపురం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదవ తరగతి చదివి తదనంతరం వారి వారి వృత్తి, ఉద్యోగాలలో స్థిరపడిపోయారు. అయితే వారంతా ప్రస్తుతం ఒకే వేదికపై ఆదివారం శంకర్పల్లి లో గల వైభవం కన్వెన్షన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ చిన్ననాటి అనుభవాలను వేదికపై పంచుకున్నారు. పాఠశాలలోని తరగతి గదిలో జరిగిన సంఘటనలను పూర్వ ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి వారి అభిప్రాయాలను పంచుకొని ఆనందంగా గడిపారు. 22 సంవత్సరాల అనంతరం ఇలా అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని వారి వారి అభిప్రాయాలలో వెలి బుచ్చారు. అప్పట్లో ఉపాధ్యాయులుగా పనిచేసిన కొందరు మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు.

## స్ఫూర్తి కళాశాల లో జరిగిన యూత్ ఫర్ సేవ కార్యక్రమం

- రాపర్తి సురేష్ గౌడ్







**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 3:**
నేడు విద్యార్థులు విద్యా తో పాటుగా ఇతర సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని మంచి ఆలోచన తో వారు ముందుకు సాగి తమ ప్రతిభను ప్రదర్శించి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని స్ఫూర్తి మహిళా కళాశాల యజమాని రాపర్తి సురేష్ గౌడ్ అన్నారు,హైదరాబాద్ నగరంలోని పలు కళాశాలల విద్యార్థుల సంబంధాల సమన్వయ కర్త లు సోమ వారం నాడు హబ్సిగూడ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల (రామంతపూర్) లో యూత్ ఫర్ సేవ సంస్థ ఓరియంటేషన్ తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్తమమైన చదువుతోపాటు సామాజిక అనుసంధాన కార్యక్రమాలలో ఎలా పాల్గొనాలి ,ఏ విధంగా భాగస్వామ్యం కావాలి అనేపలు విషయం లపైన కాలాంశానీన్ని(సెషన్) తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లెట్ల అరుణ్ సాగర్"హైదరాబాద్ కళాశాలల సంబంధాల సమన్వయకర్త".తో పాటు స్ఫూర్తి మహిళా కళాశాల యజమాని రాపర్తి సురేష్ గౌడ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల ఏటీఎంలో భారీ చోరీ

**వెలుతురు, తుక్కుగూడ 03, మార్చి :**



ఏటీఎం చోరీ చేసి రూ.30 లక్షలు ఎత్తుకెళ్లిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బ్యాంక్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం.. రావిరాల గ్రామంలో శని వారం రాత్రి ఎస్ బిఐ ఏటీఎం చోరీకి గురైంది. ఓ కారులో వచ్చిన గుర్తు తెలియని నలుగురు దుండగులు ముందుగా సీసీ కెమెరాలకు స్ప్రే కొ ట్టి ఎమర్జెన్సీ సైరన్ మోగకుండా సె న్సార్ వైర్లను కట్ చేశారు. కట్టర్, ఇనుపరాడ్ల సహాయంతో ఏటీఎం ను పగలకోటి కేవలం నాలుగు ని మిషాలుల్లో డబ్బులు తీసుకొని పా రిపోయారు. ఈ సమాచారం అం దుకున్న పోలీ సులు ఘటనా స్థలా నికి చేరుకొని ఏటీఎంను పరిశీ లించారు. మహేశ్వరం డీసీపీ సునీ త రెడ్డి, ఏసీపీ కేపీవీ రాజు చోరీ చేసిన దుండగుల కోసం బృందా లుగా ఏర్పడి గాలిస్తున్నట్లు తెలిపా రు.

## శతవాహన కాలనీలో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- 53 లక్షల వ్యయం తో నిర్మించనున్న సీసీ రోడ్డు

**వెలుతురు, సరూర్ నగర్, మార్చి 03:**



రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లింగోజిగూడ డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీలో 53 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రహదారి నిర్మాణ పనులకు ఆదివారం నాడు ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.గతంలో చిన్నపాటి వర్షానికే కాలనీలు జలమయం అయ్యేవని, అయితే నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేసి వరదనీటి ముంపు సమస్యల నుంచి విముక్తి కల్పించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి,కాలనీ వాసులు గోపాల్ రెడ్డి, శ్రీపతి రావు, అశోక్ గౌడ్.రవికుమార్, జగదీష్ రెడ్డి,కృష్ణప్రసాద్, రాఘవేందర్ రాజు,వెంకట రమణ చారి తదితరులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దైద వెంకటయ్య దశదినకర్మకు హాజరైన అంబటి మహేందర్ రెడ్డి చిలువేరు సమ్మయ్య గౌడ్

- 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేత





**కేసముద్రం వెలుతురు మార్చి 03:**
కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామ క్రాస్ రోడ్డు వద్ద దైద వెంకటయ్య దశదినకర్మకు హాజరైన డిసిసి ఉపాధ్యక్షులు అంబడి మహేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ధైద వెంకటయ్య చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్, చీకటి కిరణ్, కళాధర్,ప్రశాంత్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్, నర్ర అశోక్, వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య,ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు,మాలి మురళి,కొండా శ్రీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- విద్య నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు
- పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ పలకరింపులు





**చౌటుప్పల్, వెలుతురు న్యూస్ మార్చి 03:**
తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005-2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన గురువులు మల్లీశ్వరి, ఆంజనేయులు, బిక్కు, పార్థసారథి, శివజ్యోతి, వెంకట ముత్యాలు, ప్రభాకర్, విజయ లను విద్యార్థులందరూ ఘనంగా సత్కరించారు. అప్పటి విద్యాబుద్దులు నేర్పిన నర్మద అనే ఉపాధ్యాయురాలు అకాల మరణం చెందడంతో విద్యార్థులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కొద్ది సమయం మౌనం పాటించారు. అనంతరం ఒకరికొకరు సంబరంలో ఆత్మీయంగా పలకరించుకుని, వారి బాగోగులు, స్థితిగతులు, గురువులలో కలిసి ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారో అన్ని విషయాలు చర్చించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లింగంపల్లి కవిత, రేవెల్లి అనురాధ, కోమిరెల్లి కవిత, కొనిరెడ్డి విజయ, సుర్వి శ్రీనివాస్, వెంకట కృష్ణ, వెంకన్న, తానీషా, సైదులు, రమేష్, రాజు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 03:**
తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలము, 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న .రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే చాంద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రామన్నపేట మండల కేంద్రంలో పోస్ట్ కార్డులు సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుబాబు, మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్,జిల్లా ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎండి ఇమామ్ సాబ్, న్యాయవాది ఉద్యమ నాయకులు కోనూరు శ్రీనివాస్ గౌడ్, పాండు రంగాచారి, బెడద లింగస్వామి, ఆముదం శ్రీను, కందుల నరసింహ, ఆంజనేయులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన యాదగిరిగుట్ట నేతలు



**వెలుతురు , యాదగిరిగుట్ట, మార్చి 03:**
యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని ఆలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిశారు . జక్కిడి శివ చరణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగ కిరణ్ కుమార్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాలను ఆయనకు అందజేసి శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట నుండి యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి తనకు శుభాకాంక్షలు తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులదేనని అన్నారు ఆలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు ఆలేరు నియోజకవర్గంలో ప్రతి మండలం ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కట్కూరి ఉత్తేజ్ గౌడ్ నాయకులు మంగ అరుణ్ , యోగి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలు

**సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట మార్చ్ 03:**
ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహించి వారికి కావలసిన మందులను కూడా ఉచితంగానే అందజేస్తున్నామని సువర్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చెప్పారు. సువెన్ ఫార్మా వారి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉచిత వైద్య సివెన్ ఫార్మా పక్కన గల భరోసా సెంటర్లో శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని సువెన్ ఫార్మ పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం హర్షనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని కోరారు. సూర్యాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువమంది దయాబెటిస్, బీపీ లాంటి జీవనశైలి



వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్య విషయంలో ఇలాంటి వ్యాధులు కొంచెం కలవరం పెట్టడం బాధాకరమన్నారు. బ పోషక విలువలు కలిగిన మంచి ఆహారాన్ని, ఆరోగ్య నియమాలను, వ్యాయామ నియమాలను అవలంబిస్తూ జీవనశైలి వ్యాధులను నివారించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కోసం సువెన్ ఫార్మా నిరంతరం ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతుందని హామీ ఇచ్చారు. ప్రతి వైద్య శిబిరంలో నెలకు సరిపడామందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైకనాలజిస్ట్, ఆర్థోపెడిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచి అన్ని రకాలుగా పరీక్షలు ఉచితంగా జరుపుతున్నామని వివరించారు. ప్రజల ఆరోగ్యం కోసం సువన్ ఫార్మా చేపడుతున్న వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకొని వ్యాధులను తగ్గించుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని రమేష్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఇన్చార్జి పిఎస్ఎన్ మూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ వరప్రసాద్ రెడ్డి, హెచ్ఆర్ హెడ్ వెంకట రమణ, పీవీ రమణ,ఎం వి రమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, క్యాప్షన్ మేనేజర్ జీవన్ నాయక్, సువేన్ సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎండిన పంటకు ఎకరానికి 25వేల నష్ట పరిహారం అందివ్వాలి

- వ్యవసాయ అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందివ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 03:**
మండలంలో భూగర్భ జలాలు అడగంటి ఎండిపోయిన వరి పంటను ప్రభుత్వ యంతంగం, వ్యవసాయ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 25 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. జనంపల్లి గ్రామంలో రైతు సంఘం నాయకులతో కలిసి నీరందక ఎండిన రైతు పండుగ రాజమల్లు వరి పంటను పరిశీలించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ రామన్నపేట మండలంలో 28000 ఎకరాల వరి పంట వేస్తే ఇప్పటికి 800 ఎకరాల వరి పంటకు నీరందక ఎండిపోయాయని అన్నారు.సిరిపురం, వెల్లంకి, సర్నెనిగూడెం, కొమ్మాయిగూడెం, రామన్నపేట, జనంపల్లి, పిల్లిగూడెం గ్రామాల్లో ఇప్పటికే పంటలు ఎండుతున్నాయన్నారు.



వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇంకా 10 రోజుల్లో ఎండలు ముదిరితే ఇంకా రైతులు నష్టపోయేది ప్రమాదం ఉందన్నారు.ప్రతీ ఎకరాకు రైతుకు పెట్టుబడి 30వేల రూపాయల వరకు వస్తుందని అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అధికారులు పంట నష్టం అంచనా వేసి నివేదిక ప్రభుత్వానికి పంపించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు,గొరిగే సోములు, మేడి పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మహిళా వ్యాపారవేత్తలను తయారుచేయటం లక్ష్యంగా పెట్టుకున్నాం

- శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం.

**కూకట్ పల్లి మార్చి 03 వెలుతురు:**
మహిళలు సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించాలని శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ వైస్, బి 2 బి ఎక్స్‌పో 2025 హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కోవ్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ ఇందుమతి శ్రీరంగం హాజరై మహిళా వ్యాపారవేత్తలకు, బి 2 బి కార్యక్రమాలకు తన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరంగం ఫౌండేషన్, కోవ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రీ ఫ్రీ యూనివర్స్ మధ్య అవగాహనా ఒప్పందం ఎం ఓ యు కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇద్దరు సంస్థలు కలిసి నూతన మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధికి, వ్యాపార అవకాశాల విస్తరణకు సహకరించనున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 మంది మహిళా వ్యాపారవేత్తలకు శక్తి అవార్డులు ప్రదానం చేశారు. అలాగే



40 పైగా బయ్యర్లు (ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థలు) 70 పైగా సెల్లర్లు పాల్గొన్న బి 2 బి ఎక్స్పో ఈవెంట్ జరిగింది. ఇందుమతి శ్రీరంగం ఈ సమ్మిట్‌లో శ్రీరంగం ఫౌండేషన్ తరఫున రెండు రోజులపాటు పూర్తిగా పాల్గొని మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి మద్దతుగా ఫౌండేషన్ చేసే కృషిని వివరించారు. శ్రీరంగం ఫౌండేషన్ మహిళా సాధికారత, విద్య, ఆరోగ్య సంరక్షణ, సామాజిక అభివృద్ధిలో విశేష సేవలు అందిస్తున్న సంస్థ అని అన్నారు. మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించడంలో శ్రీరంగం ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని ఇందుమతి శ్రీరంగం తన ప్రసంగంలో తెలిపారు.కోవ్ తో కలిసి పని చేయడం ద్వారా మరిన్ని మహిళలకు మద్దతు అందించేందుకు శ్రీరంగం ఫౌండేషన్ కట్టుబడి ఉందని ఆమె వెల్లడించారు.

## ఘనంగా కార్పొరేటర్ జూపల్లి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి మార్చి 03 వెలుతురు:**
కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, దీనబంధు కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్,



ప్రముకులు జూపల్లిని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ, కార్పొరేటర్ జూపల్లి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కితాబిచ్చారు. అంతకుముందు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కె.నవీన్ కుమార్ పలువురు ప్రముఖులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు జూపల్లిని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా నిమ్మల సంతోష్ రావు జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి మార్చి 3 వెలుతురు :**
బిఆర్ఎస్ యువ నాయకుడు నిమ్మల సంతోష్ రావు జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానుల మధ్య సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై సంతోష్ రావు ను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణారావు చేతుల మీదగా పారిశుద్ధ్య కార్మికులు, పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నిమ్మల సంతోష్ రావు కీలక పాత్ర పోషించి యువతను ప్రోత్సహించారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, మాధవరం రంగారావు, గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, కార్తీక్ రావు స్థానిక నాయకులు సందీప్ ముదిరాజ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పవు

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్...



**కూకట్ పల్లి మార్చ్ 3 వెలుతురు:**
కళాశాల యాజమాన్యాలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళనలు తప్పవని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదని విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం కుమార్ యాదవ్ స్థానిక బీజేవైఎం నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసి హాల్ టికెట్లు ఇవ్వాలని కోరి విద్యార్థులకు హాల్ టికెట్ ఇప్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలను కోరారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకోకుండా పరీక్షలు సజావుగా వ్రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని అన్నారు. లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరించారు. ఏ ఒక్క విద్యార్తికి హాల్ టికెట్ ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బంది పెడితే 8008000724 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. అలాగే ఇంటర్ పరీక్షలు రాస్తే ప్రతి విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్లు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు పెత్తరి రమేష్, సురేష్, హరిప్రసాద్, హుస్సేన్, చందు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు అవార్డులు..

- చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞశర్మ...
- ఆకట్టుకున్న బిందు మాధవి, భావన కూచిపూడి నృత్యం...



**కూకట్ పల్లి మార్చి 03 వెలుతురు:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడి నృత్య కళా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆదివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. నగరంలోని బిర్లా భాస్కర ఆడిటోరియంలో కళాకర్ తెలుగు టీవీ, శివనంది అవార్డ్స్ 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నృత్య పోటీలలో హైదర్ నగర్ లోని రుహాని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన బిందు మాధవి, భావనల తోపాటు పలువురు చిన్నారులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కూచిపూడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు దైవజ్ఞ శర్మ అవార్డులు ప్రధానం చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతిక కళలను భావితరాలకు అందించడానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. చిన్న వయస్సులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన రుహనా కూచిపూడి నృత్య అకాడమీ బృందాన్ని ఆయన ఆశీర్వదించారు.

## బిగ్ టివి వారి ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన....







**జహీరాబాద్ వెలుతురు మార్చి 03:**
మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఎస్ త్రి (S3)హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీ హనుమాన్ మందిరం ఆవరణలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్, బీపీ, జెనరల్ చెక్కప్స్ వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజమాన్యానికి అలాగే ఎస్ త్రి (S3)ఆస్పత్రి డాక్టర్లకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, ఎస్ త్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యంపి సురేష్ కుమార్ షేట్కర్....

- మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు మార్చ్ 03:**
సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం వారు నిర్వహించిన ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో యంపి సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు వారికి జ్ఞాపికను అందచేసి సన్మానించారు. కార్యక్రమంలో టిజిఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, మంకల్ సుభాష్, శుక్లవర్దన్ రెడ్డి, అశోక్, రాకేష్ గుప్త, ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చెర్మెన్ వై.నరోత్తం..

**జహీరాబాద్ వెలుతురు మార్చి 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పాండురంగ వీధిలో ఆదివారం జరిగిన ఉమామహేశ్వర పాండురంగ కళ్యాణమహోత్సవం, ఆర్యవైశ్య భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ టీఎస్ఎస్సిసిడిసి చైర్మన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం తరపున వారికి శాలువా కప్పి మెమోంటోతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజగోపాల్, వెంకటేశం, నామ రవికిరణ్, గౌతమ్, ఆంజనేయులు, వీర్ శెట్టి, చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



## పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి..

- మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు...

**కరీంనగర్ వెలుతురు మార్చి 03:**



కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు , కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, . ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని , ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, . పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

## ఆర్టిసి కార్మికులను వేధిస్తున్న డిఎం ను సస్పెండ్ చేయాలి

- కార్మికులపై పని భారం తగ్గించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కార్మికుల మొర



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**
రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న డిపో మేనేజర్ విశ్వనాథ్ ను సస్పెండ్ చేయాలని , కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, ఆర్ టి సి కార్మిక సంఘం నాయకులు కె. ఎస్. రావు డిమాండు చేశారు. ఆర్ టి సి కార్మికులతో కలిసి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆసిఫాబాద్ డిపోలో పని చేస్తున్న కార్మికులపై భారం పెంచి వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ వెళ్ళే సర్వీసులను నడిపితే మూడు రోజుల పని దినాలుగా ఉన్న దానిని రెండు రోజులకు కుదించే కుట్ర చేస్తున్నారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పెరుతో పని చేయని మిశన్ ద్వారా టెస్ట్ చేసి కార్మికులపై తప్పుడు నివేదికలు ఇచ్చి సస్పెండ్ చేయడం, సర్వీస్ నుండి రిమూవల్ చేయడం చేస్తున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాల్లో 216 మంది కార్మికులను సస్పెండ్, రిమూవల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సొలొమాన్, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ వేధింపులు ఆపాలని, ఆర్ ఎం ను ట్రాన్సుర్ చేయాలని, డి ఎం విశ్వనాథ్ ను సస్పెండ్ చేయాలని విన్నవించగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారని, ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని ఏమాజి తెలిపారు. కేంద్ర మంత్రినీ కలిసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, ఆర్ టి సి కార్మికులు పాల్గొన్నారు.

## యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**





రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సాగునీటి శాఖ అధికారులు, వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, వ్యవసాయ బోరుబావుల క్రింద సాగు అయ్యే యాసంగి పంటలకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో ఒక ఎకరం కూడా ఎండిపోకూడదని, వచ్చే 10 రోజులు చాలా కీలకమైన సమయమని అన్నారు. ప్రాజెక్టుల నుండి చెరువులను నింపాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని, సాగు నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని, వృథా చేయకూడదని తెలిపారు. తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఎ. ఈ., మండల వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, త్రాగునీరు, సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో గల ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న నూతన మెనూ అమలుపై తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని, ప్లాస్టిక్ వాడకం కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని సాగు అయ్యే యాసంగి పంటల కొరకు ఎత్తిపోతల పథకం, ప్రాజెక్టులు, చెరువులు, బోరుబావుల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా అధికారులు ప్రతి రోజు సందర్శించి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూను పరిశీలించి, వసతి గృహాలలో రాత్రి బస చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. టాస్కోర్స్, ఫుడ్ సెక్యూరిటీ శాఖ అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భోజనం, వంట తయారీకి వినియోగించే బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, సురేష్ శెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు మార్చి 03:**
ఇటివల ఉత్తరప్రదేశ్ ప్రయగ్‌రాజ్ లో కుంభమేళా కు వెళ్ళి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకట్ రాం రెడ్డి, డిప్యూటీ ఎక్సక్యూటివ్ ఇంజినీర్ కుటుంబ సభ్యులను యంపి సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ జహిరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్ కల్ మండలం గాంగ్వర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ఆధునిక సాంకేతిక విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**
ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అభ్యర్థులకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో, మంచిర్యాల పట్టణంలోని ఐ.టి.ఐ. కళాశాల ప్రాంగణంలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఆధునిక రంగాలలో అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా వివిధ అత్యాధునిక సాంకేతికత కోర్సులను అందించడం జరుగుతుందని, వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి పొందేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ద

## బెల్లంపల్లి శాంతిఖని 2 లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రతిపాదన విరమించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**
బెల్లంపల్లి శాంతిఖని 2 లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ప్రతిపాదన విరమించుకోవాలని పెర్కపల్లి, బట్వాన్ పల్లి, పాత బెల్లంపల్లి, లింగాపూర్, ఆకెనపల్లి, బుచ్చయ్య పల్లి గ్రామాల రైతులు, ప్రజలు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వందించి వెంటనే లాంగ్ వాల్ పనుల ను ఆపివేస్తనని హామీ ఇచ్చారు అని రైతులు తెలిపారు.

## లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**



లింగ నిర్ధారణ పరీక్ష చట్ట రీత్యా నేరమని, పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 52 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్ సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి సారించాలని, పరీక్షలు చేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లు వైద్యుల వివరాలు, స్కానింగ్ పరికరాల వివరాలు ఆన్లైన్లో పి.సి.పి.ఎన్.డి.టి. లో నమోదు చేయాలని, స్కానింగ్ గదిలో ఎలాంటి ఫొటోలు ఉండకూడదని, స్కానింగ్ చేయించుకునే వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా 5 స్కానింగ్ సెంటర్లు అనుమతించడం జరిగిందని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ, మగ బిడ్డ అని అడుగవద్దని, ఇది చట్ట రీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, ప్రోత్సహించిన వారికి 3 సం?ల వరకు జైలుశిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఆడ పిల్లను కోల్పోతే ఒక తల్లిని, ఒక ఇల్లాలిని, ఒక బామ్మను, ఒక సోదరిని, ఒక స్నేహితురాలిని కోల్పోయినట్లేనని, భ్రూణహత్యలను ఆపేద్దాం ఆడపిల్లను కాపాడుకుందామని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం – బ్రతకనిద్దాం – చదవనిద్దాం– ఎదగనిద్దామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, –ప్రజలు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధంపై నడుము బిగించాలని, అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే 9440586982 నంబర్లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. కృపాబాయి, పి.ఓ.ఎన్.సి.హెచ్. డా. రాధిక, డా. రాజ్కరణ్, డా. అభినవ్, డా. విక్రమ్, హీల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఇబ్రహీం, రాంప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాంతారావు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద కారు బీభత్సం



**హైదరాబాద్, ఫిబ్రవరి3 ( వెలుతురు):** ఎన్టీఆర్ఘాట్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఓ కారు రోడ్డు డివైడర్ను ఢీకొన్న కారు ఫుట్పాత్పైకి ఎక్కింది. అయితే రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభంతో పాటు రెండు చెట్లు ధ్వంసమయ్యాయి. గత అర్ధరాత్రి సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఫుట్పాత్పై ఉన్న కారును అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. కారు నెంబర్ ఆధారంగా వాహనం ఎవరిది అనే దానిపై ఆరా తీస్తున్నారు పోలీసులు. కారు 120 కిలోమీటర్ల స్పీడు పైగానే కారు వచ్చి డివైడర్ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో ఎవరైనా ఉండి ఉంటే ఎంతటి ఘోరం జరిగేదని చర్చించుకుంటున్నారు. రెండు భారీ చెట్టు ధ్వంసమయ్యాయంటే కారు ఎంత వేగంగా వచ్చిందో అర్థం చేసుకోవచ్చని జనాలు చెప్పుకుంటున్నారు.

## హైదరాబాద్కు వచ్చిన మేధా పాట్కర్

- **ఆమెను అడ్డుకుని పంపించివేసిన పోలీసులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):** సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ చాదర్ఘాట్లో ఒక ఇంటికి వచ్చారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆమె ఉన్న ఇంటి వద్దకు వచ్చారు. అయితే ఆమె మూసీ సుందరీకరణ ప్రాంతానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో పోలీసులు మేధాపాట్కర్ను అదుపులోకి తీసుకొని పంపించివేశారు. తాను తన ఫ్రెండ్స్ ఇంటికి మాత్రమే వచ్చానని మేధాపాట్కర్ చెప్పినా పోలీసులు వినలేదు. ఈ ప్రాంతంలో ఉండవద్దంటూ ఆమెను పోలీసులు పంపించి వేశారు. అంతేకాకుండా ఆమెను అదుపులోకి తీసుకుని అనేక ప్రశ్నలు వేశారు. ఈ ప్రాంతంలో ఎవరూ ఉండకూడదని వెళ్లిపోవాలన్నారు. కాగా నర్మదా బచావో అనే నినాదంతో మేధాపాట్కర్ ఓ పర్యావరణ ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆమె హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



## చెత్త నిర్ణయాలతో సంక్షోభంలోకి తెలంగాణ

- **కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్**
- **సీఎం రేవంత్ తప్పిదాల వల్ల పడిపోయిన వృద్ధిరేటు : కేటీఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):** సీఎం రేవంత్రెడ్డి చెత్త నిర్ణయాలతో తెలంగాణ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

## రంగనాయక్సాగర్ను పరిశీలించిన అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూచనతో అధికారులు కదిలారు. నిన్న సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్ను రంగనాయక సాగర్ నుంచి నీళ్లు ఇప్పించాలని తంగళ్లపల్లి మండలంలోని జిల్లెళ్ల, నేరెళ్ల, చిన్న లింగాపూర్, రామచం ద్రపురం, దాచారం రైతులు కోరిన విషయం తెలిసిందే. స్పందించిన కేటీఆర్ ఎస్ఈతో ఫోన్లో మాట్లాడి నీళ్లు అందివ్వాలని సూచించారు. దీంతో సోమవారం జక్కాపూర్లోని రంగనాయక సాగర్ కాల్వను ఎస్ఈ రవీందర్, అధికారులు తంగళ్లపల్లి మండలంలో రైతులుతో కలిసి సందర్శించారు. కాలువను పరిశీలించి నీటి సరఫరా చేస్తామని, నీటి ఫ్లో కూడా పెంచుతామని పేర్కొన్నారు. రంగనాయక సాగర్ కాల్వ నుంచి జిల్లెళ్ల వరకు నీటి సరఫరా చేస్తామని, కాలువలో భూములు కోల్పోయిన రైతులకు, పెండింగ్లో ఉన్న భూ పరిహారం రూ.55 లక్షలు రైతులకు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రంగనాయక సార్ కాలువ ద్వారా అందరికీ సమానంగా నీటి సరఫరా చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్కు తంగళ్లపల్లి మండలంలోని రైతులు కృతజ్ఞతలు తెలిపారు. వీరిలో మాజీ సర్పంచ్ మాట్ల మధు, మాజీ సింగిల్ విండో చైర్మన్ పబ్బతి విజయేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఏనుగు రాజేశ్వరరావు, రైతులు ఉన్నారు.



## రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడి

- **10వేలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్ట్రార్ను పట్టుకున్న అధికారులు**




**నిజామాబాద్, ఫిబ్రవరి3 ( వెలుతురు):** రూ. 10 లంచం తీసుకంటూ ఓ అధికారి ఏసీబీ అధికారులకు చిక్కన సంఘటన నిజామాబాద్లో సోమవారం చోటుచేసు కుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరా లు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని కవితా కాంప్లెక్స్ రెండవ అంతస్తు లో ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఓ వ్యక్తి కి సంబంధించిన ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ శ్రీరామరాజు సదరు వ్యక్తి వద్ద నుంచి రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు రిజిస్ట్రేషన్ కార్యాలయంపై దాడి చేసి లంచం డబ్బులతో రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న శ్రీరామరాజును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

- **జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**

జిల్లాలో ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న ఎస్.ఎస్.సి. పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.50 గం.ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుండి 11 గం.ల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్ఇట్ %ం% అరబిక్), ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ.ఎస్.ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్నిట్ %ం% అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత, విద్యార్థులు పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. బస్సు సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా, పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

## ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో బడ్జెట్, నిధుల వినియోగం తదితరాల సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యంతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, ఈ.ఈ.లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఆర్థిక సంవత్సరం ముగింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో కేటాయించిన అభివృద్ధి పనుల నిర్వహణ కొరకు మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు, గుత్తేదారులకు కేటాయించిన పనుల వివరాలు, ఖర్చులు, జి.ఎస్.టి., ఇతర పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. శాఖల వారిగా అభివృద్ధి, సంక్షేమ పనులకు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేసి పనులు పూర్తి చేసినట్లయితే నిర్ధారణ చేసి 5 రోజులలోగా ధృవపత్రం సమర్పించాలని, డి.ఎం.ఎఫ్.టి. నిధుల నుండి పనుల సంబంధించి పనుల కొరకు నిబంధనల ప్రకారం అడ్వాన్సు విడుదల చేసుకోవాలని, లేకపోతే నిధులు తిరిగి అందించాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, సంబంధిత బిల్లులు సమర్పించాలని, మార్చి-2025 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా నిధుల విడుదల, పనుల పురోగతి, ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు

- *అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు........*
- *రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు*
- *పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.*



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చ్ 03**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి0చి0దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-03-2025 నుండి 01-04-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-03-2025 నుండి 01-04-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) BNS 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) (a) & ( ఎ), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-03-2025 ఉదయం 6:00 నుండి 01-04- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్. ఐజీ ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు




**హైదరాబాద్, మార్చి 3, ( వెలుతురు)** రంగారెడ్డి జిల్లా ఆర్టిఏకు ఒక్కరోజే 37 లక్షలకుపైగా ఆదాయం వచ్చింది. టీజీ 07 పి 9999 రిజిస్ట్రేషన్ నెంబర్కు 9 లక్షల 87 వేల అత్యధిక ధరకు పలికింది. ఫిలిం స్టార్లు, డబ్బున్న బడ వ్యాపారులు, పెద్ద పెద్ద కంపెనీలు ఫ్యాన్సీ నెంబర్లను ఇష్టపడటం మనం చూస్తుంటాం. ఇప్పుడు ఫ్యాన్సీ నెంబర్లు కోసం మధ్య తరగతి వాళ్లు కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.తమ వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్లు ఉంటే రీసెల్లో కూడా మంచి ధర వస్తుందని ఆలోచన చేస్తుంటారు.మణికొండలోని రంగారెడ్డి జిల్లా ఆర్టిఏ ఆఫీస్కు ఒక్కరోజులోనే 37 లక్షల 29,690 రూపాయల ఆదాయం వచ్చింది. అది కూడా ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా. స్వతహాగా ఫ్యాన్సీ నెంబర్ల కోసం జనం ఎగబడుతూ ఉంటారు. సెంటిమెంట్, జాతకరీత్యా, పేరు బలంతో ,సంఖ్యాబలంతో తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు తమకు కావాల్సిన సిరీస్లో తీసుకోవడం సాధారణంగా చూస్తూ ఉంటాం. అయితే ఆ నెంబర్లు ఫ్యాన్సీగా ఉంటే వాటికి అత్యధిక డిమాండ్ ఉంటుంది. కేవలం వాహనాలకే కాదు మొబైల్ నెంబర్లలో కూడా ఫాన్సీ నెంబర్ల కోసం ఎక్కువ డబ్బు చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. అయితే మణికొండ లో ఉన్న రంగారెడ్డి జిల్లా ఆర్టిఏ ఆఫీస్ కి రోజు నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్లు వేలంపాట లో అంత ధనం వచ్చి పడిందిఅయితే టీజీ 07 పి 9999 నెంబర్ నీ ముప్ప ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొనుగోలు చేసింది. వేలంలో పాల్గొన్న ఈ సంస్థ ఆ నెంబర్ కి ఏకంగా 9,86,999 రూపాయలను వేలంలో పాడి సొంతం చేసుకుంది. ఆ తర్వాత క్రమంలో టీజీ 07 ఆర్ 0009 అనే నెంబర్ నీ కే ఎల్ ఎస్ ఆర్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ అనే సంస్థ 7.50 లక్షలకు వేలంపాటిలో దక్కించుకుంది. ఇది మాత్రమే కాదు మొత్తం మణికొండలో 106 మంది ఫాన్సీ నెంబర్ల వేలం పాటలో పాల్గొన్నారు. ఈ ఫాన్సీ నెంబర్ లు కొంతమందికి సెంటిమెంట్ అయితే మని కొంత మందికి హోదా కోసం కొనుగోలు చేస్తుంటారు.

## అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




**పెద్దపల్లి,ఫిబ్రవరి3( వెలుతురు):** అసమర్థ కాంగ్రెస్ పాలనతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వార్కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో సోమవారం ధర్మారం, ఎండపల్లి, వెల్గటూరు మండలాలల్లోని కాల్వ చివరి గ్రామాల రైతులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో మూడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండలంలోని చివరి గ్రామాలకు సాగునీటికి శాశ్వత పరిష్కారం అందించడానికి రూ.13 కోట్ల నిధులను మంజూరు చేయించామన్నారు. ఆ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల పాటు లింకు కాలువ పనులు ప్రారంభించగా దాదాపు 90 శాతం పూర్తయిందని ఆయన వివరించారు. కానీ మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాల్వ పూర్తి చేయిం చడానికి శ్రద్ధ వహించడం లేదని ఆరోపించారు. లక్ష్మణ్ కుమార్కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింక్ కాలువ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ చేశారు. అదేవిధంగా సారంగాపూర్ మండలంలోని రోళ్ల వాగు పనులు పూర్తి చేయాలన్నారు. తనను విమర్శించే నైతికత లక్ష్మణ్ కుమార్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

## ఆస్తి కోసం తల్లిని హత్య చేసిన తనయుడు

**హైదరాబాద్,ఫిబ్రవరి3( వెలుతురు ):** నవమాసాలు మోసి కనిపెంచిన తల్లిని కనికరం ఓ కసాయి హత్య చేశాడు. ఆస్తి కోసం కన్నతల్లినే కర్కశంగా కత్తితో పొడిచి చంపాడు. వివరాల్లోకి వెళ్తే... తెల్లాపూర్ దివినో విల్లాస్లో నివాసముం టున్న రాధిక (52) ను ఆమె కొడుకు కార్తీక్ రెడ్డి సోమవారం ఉదయం ఆస్తి కోసం తల్లితో గొడవ పడ్డాడు. ఈక్రమంలో తల్లిపై కత్తితో దాడి చేసి ఎనిమిదిసార్లు పొడిచాడు. గమనించిన స్థానికులు రాధికను హుటాహుటిన హాస్పిటల్కు తరలించారు. చికిత్స పొందుతూ రాధిక మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కార్తిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితుడు మత్తు పదార్థాలు సేవిస్తూ, మద్యానికి బానిసైనట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

- పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**హైదరాబాద్/విజయవాడ,మార్చి3( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ ప్రక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ ప్రక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

# నష్టాలను పూడ్చుకునే యత్నం

- వేయిమంది ఉద్యోగులను తొలగించనున్న ఓలా ఎలక్ట్రికల్




**ముంబై,మార్చి3( వెలుతురు ):**
ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల సంస్థ ఓలా ఎలక్ట్రిక్ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునేందుకు సిద్ధమవుతోంది. నష్టాలను పూడ్చుకునేందుకు కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి సుమారు 1,000 మంది వరకు సిబ్బందికి లేఆఫ్ ఇవ్వాలని ప్రణాళికలు వేస్తోందని 'బ్లూమ్‌బెర్గ్' తన కథనంలో పేర్కొంది. ప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. ఐదు నెలల వ్యవధిలో ఓలా (క్షిజీ) నుంచి ఇలాంటి వార్తలు రావడం ఇది రెండోసారి. గత నవంబర్‌లో 500 మంది సిబ్బందిని ఓలా ఎలక్ట్రిక్ తొలగించింది. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్దమొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. అలాగే నెట్‌వర్క్ విస్తరణలో భాగంగా 800గా ఉన్న స్టోర్ల సంఖ్యను ఓలా ఎలక్ట్రిక్ 4 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. విద్యుత్ వాహన విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఓలా ఎలక్ట్రిక్‌పై ఇటీవల కాలంలో ఫిర్యాదులు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విక్రయానంతర సేవల విషయంలో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్‌కు 10వేలకు పైనే ఫిర్యాదులు రావడం, దీనిపై సెంట్రల్ కన్జూమర్ ప్రొటెక్షన్ అథారిటీ విచారణకు ఆదేశించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతో స్టోర్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే లాభదాయకతలోకి వచ్చేందుకు కంపెనీ లేఆఫ్‌లు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కంపెనీ షేరు విలువ 52 వారాల కనిష్ఠానికి చేరింది. ఎన్ఎస్ఈలో షేరు విలువ 5 శాతం క్షీణించి రూ.54 వద్ద కదలాడుతోంది.

# చికెన్ మేళాకు ఎగబడ్డ జనం

- పోటీపడి చికెన్ వంటకాల ఆరగింపు

**రాజమండ్రి,మార్చి3( వెలుతురు):**
బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ప్రజల్లో అపోహలను తొలగించేందుకు రాజమండ్రిలో చికెన్ మేళాకు అనుహ్య స్పందన లభించింది. చికెన్ వంటకాలను తినడానికి నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు. మేళాలో వివిధ రకాల చికెన్ వంటకాలను ఏర్పాటు చేశారు. చికెన్ వంటకాలను ఆరగించడానికి నాన్ వెజ్ ప్రియులు ఎగబడ్డారు. చికెన్ హోల్ సేల్ అండ్ రిటైల్ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి ఆజాద్ చౌక్ సెంటర్లో ఈ చికెన్ మేళాను ఏర్పాటు చేశారు. చికెన్ 100 డిగ్రీల వేడిలో ఉడికించి తినడం వల్ల బర్డ్ ఫ్లూ మనిషికి వచ్చే అవకాశం లేదని తెలియజెప్పడానికి ఈ మేళా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బర్డ్ ఫ్లూ భయంతో చికెన్, గుడ్డు అమ్మకాలపై తీవ్ర ప్రభావం చూపిందని నిర్వాహకులు ఆవేదన చెందారు. పౌల్ట్రీ రంగానికి అపార నష్టం వాటిల్లిందని అన్నారు. చికెన్ మేళాకు అనూహ్యస్పందన రావడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. బర్డ్ ఫ్లూ కారణంగా చాలామంది చికెన్ చినడం మానేశారు. అయితే ప్రజలు ప్రస్తుతం కోడి మాంసం, గుడ్లు ఎలాంటి సందేహం లేకుండా తినొచ్చని అధికారులు చెబుతున్నారు. వైరస్ 75 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద చనిపోతోందని.. ఇంట్లో గుడ్లు, మాంసాన్ని 100 సెంటిగ్రేడ్ వరకు ఉడికిస్తాం కాబట్టి తినటంతో ఎలాంటి సందేహం లేదని అధికారులు వివరిస్తున్నారు. ఇటీవల గుంటూరులోనూ చికెన్ మేళాకు ప్రజలు ఎగబడ్డారు. హైదరాబాద్‌లోనూ ఇదే పరిస్థితి . చికెన్ తినడం వల్ల బర్డ్‌ఫ్లూ రాదని పౌల్ట్రీ యజమానులు పేర్కొన్నారు.

# కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

- జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం
- తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



**చెన్నై,మార్చి3( వెలుతురు):**
లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపిదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘం గుర్తింపుపొందిన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్రప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# భారత స్టాక్ మార్కెట్ కు ఏమైంది




**ముంబై,, మార్చి 3, ( వెలుతురు)**
భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో బీఎస్ఈ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, KEI ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ & అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, IEX, RR కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ గణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. కానీ ఆర్థిక వృద్ధి మందగించడం, ఆదాయాలు బలహీనంగా ఉండటం, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని NSDL డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించు కున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి. %మీజ×% ఆసియా మాజీ జపాన్ సూచీ 1.21 శాతం పడిపోయింది. వాల్ స్ట్రీట్‌లో ఎన్విడియా బలహీన ఫలితాల తర్వాత ఈ క్షీణత వచ్చింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగా-క్యాప్ కంపెనీలతో సహా ఎన్విడియా ఆదాయ నివేదిక తర్వాత %ూ×% స్టాక్‌లు కూడా అమ్ముడయ్యాయి. ఈ కథనం రాసే సమయానికి, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.2 శాతం పడిపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, టెక్ మహీంద్రా, ఎంఫసిస్ అత్యధికంగా 4.5 శాతం వరకు నష్టపోయాయి.ఇది కాకుండా, అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే నిర్ణయం కారణంగా మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాన్ని డొనాల్ట్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇది మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది. దీంతోపాటు, ట్రంప్ చైనా వస్తువులపై 10 శాతం సుంకం విధించారు. యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే సరుకులపై 25 శాతం సుంకం విధిస్తానని హామీ ఇచ్చారు. దీని కారణంగా మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది.భారత స్టాక్ మార్కెట్ పతనంలో చైనా పాత్ర కూడా ముఖ్యమైనది. గత నెలలో తీవ్ర క్షీణత తర్వాత చైనా మార్కెట్లో పెట్టుబడులు పుంజుకున్నాయని బోఫా సెక్యూరిటీస్ తెలిపింది. కాగా, భారత మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడులు రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అక్టోబర్ 2024 నుండి, భారతదేశ మార్కెట్ క్యాప్ 1 ట్రిలియన్ డాలర్లు తగ్గింది. అయితే చైనా మార్కెట్ క్యాప్ 2 ట్రిలియన్ డాలర్లు పెరిగింది. నిఫ్టీలో 1.55 శాతం క్షీణతకు భిన్నంగా, చైనా హ్యాంగ్ సెంగ్ సూచీ కేవలం ఒక నెలలోనే 18.7 శాతం పెరిగింది. మార్కెట్ ప్రస్తుతం దిద్దుబాటు స్థితిలో ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి ఏదైనా కొత్త పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ప్రాథమికాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, మీ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టండి.

# సూపర్ సిక్స్ సగం మందికి కట్...

- బడ్జెట్ కేటాయింపులపై అనుమానాలు




**విజయవాడ, మార్చి 3, ( వెలుతురు)**
ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టిడిపి, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిసాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవలి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపులు లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్థించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ ట్రోల్స్ అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే.. 85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగానూ ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9, 400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల కనెక్షన్లకు.. వీటికి ప్రభుత్వం ఇచ్చే నగదు ఏటా ?3,500 కోట్లు. కానీ అలాట్ చేసిన బడ్జెట్ ?2,600 కోట్లు. ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగలేదు కదా? జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో రెండున్నర సంవత్సరాలు కరోనాకే పోయింది కదా. అయినప్పటికీ పథకాల అమలు నిలిపివేయలేదు కదా. మిగతా రెండున్నర సంవత్సరాల కాలంలోనూ బ్రహ్మాండంగానే పథకాలు అమలు చేశారు కదా. మరి ఇప్పుడు ఏమైంది? కరోనా రాలేదు.. లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కడికి పోతున్నాయి. బడ్జెట్లో కోతలు పెడుతున్నారని" ఆ వీడియోలో వ్యక్తి ప్రశ్నించారు. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా గ్రూపులో తెగ ప్రచారం చేస్తున్నాయి. మరి దీనిపై టిడిపి నాయకులు ఏ విధమైన కౌంటర్ ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

# అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

### ఆనోరా మూవీకి అవార్డులు పంట

### అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక

యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది. లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమి అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమో÷-డలెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, దోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు. సినీరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అవార్డు ఆస్కార్ అత్యున్నత అవార్డును ఒక్కసారైనా అందుకోవాలని ప్రతీ నటుడు, ఆర్టిస్ట్, టెక్నీషన్ అనుకుంటూ ఉంటారు. అలాంటి అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.



కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో గల డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా సాగింది. ఈ వేడుకకు సినీ తారలతోపాటు టెక్నీషియన్స్ హాజరయ్యారు. ఉత్తమ సహాయ నటుడితో మొదలైన అవార్డుల ప్రదానోత్సవం బెస్ట్ పిక్చర్‌తో ముగిసింది. ఇక అనోరా కథ విషయానికొస్తే.. ఇదో వేశ్య కథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే దీన్ని తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోవడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడా చేసుకుంటాడు. ఈ విషయం తెలుసుకున్న కుర్రాడి తల్లిదండ్రులు.. ఈ పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లి పోతారు. దీంతో వేశ్య ఏం చేసింది..? అతడిని వదిలేస్తుందా..? అనేది మిగతా స్టోరీ. సుమారు 6 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.52 కోట్లతో ఈ చిత్రాన్ని రూపొందించగా.. ఊహించని రీతిలో 41 మిలియన్ డాలర్లు అందుకుని కలెక్షన్లలో రికార్డులు సృష్టించిందీ చిత్రం. ఇక విడుదలకు ముందే ఈ చిత్రం పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. 2024 మేలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించగా.. విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అంతేకాదు కేన్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'పామ్ డి ఓర్' అవార్డును సీన్ బేకర్ అందుకున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా–2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండు బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్సనూ అందుకుంది. ఇప్పుడు ఆస్కార్ వేడుకల్లో సత్తా చాటి.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది.






## నాలుగు పదుల వయస్సులో అందం తగ్గని ఖడ్గం హీరోయిన్

ఖడ్గం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు అంత సులువుగా మరిచిపోలేరు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజు ఈ సినిమా తప్పక ప్రసారం కావల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కించగా, ఇందులో హీరో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, రవితేజ, బ్రహ్మాజీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక కథానాయికలుగా సోనాలి బింద్రే, సంగీత నటించారు. ఇక చిత్రంలో ఓ భామ స్పెషల్ అట్రాక్షన్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరో కాదు కిమ్ శర్మ. ముసుగు వెయ్యొద్దు మనసు మీద అంటూ వచ్చే పాటతో ఓ ఊపు ఊపేసిన ఈ చిన్నది తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. అయితే చాలా మంది తారలు కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు సినీ పరిశ్రమ నుండి మెల్లగా తప్పుకుంటున్నారు. ఆ కోవలో కిమ్ శర్మ కూడా ఒకరు. ఖడ్గం చిత్రంలో శ్రీకాంత్ వెంటపడినఈ అమ్మాయి ఖడ్గం సినిమాలో వన్ ఆఫ్ ది బెస్ట్ రోల్ లో నటించింది. రామ్ చరణ్ నటించిన మగధీర చిత్రంలో కూడా ఈ భామ స్పెషల్ సాంగ్‌తో అదరగొట్టేసింది. అయితే ఎందుకో ఈ మధ్య తెలుగు సినిమాలలో కనిపించడం లేదు. బాలీవుడ్‌లో సెటిల్ అయిందని తెలుస్తుండగా, అక్కడ పలు సినిమాలతో పాటు స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. కిమ్ శర్మ.. బీటౌన్ నటుడు హర్షవర్ధన్ రానాతో ప్రేమాయణం సాగించినట్టు అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది. ఇద్దరు పలు మార్లు బయట జంటగా కనిపించారు. అయితే ఏం జరిగిందో ఏమో కాని ఈ ఇద్దరు విడిపోయారు. అయితే సినిమాలకి కాస్త దూరంగా ఉంటున్న కిమ్ శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర ఫొటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. ప్రస్తుతం కిమ్ శర్మ వయసు 44 ఏళ్ల వయస్సు ఉంటుందని, ఈ వయసులోనూ ఏమాత్రం చెరగని అందంతో అభిమానులను కట్టిపడేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైన ఈ వయస్సులోను కిమ్ శర్మ ఇలా రెచ్చగొడుతుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## హీరోయిన్‌గా మారిన చైల్డ్ ఆర్టిస్ట్



సినీరంగంలోకి బాలనటీనటులుగా అడుగుపెట్టి అడియన్స్ హృదయాల్లో స్థానం సంపాదించుకున్న తారల గురించి చెప్పక్కర్లేదు. చిన్న వయసులోనే అద్భుతమైన నటనతో ప్రశంసలు అందుకున్నారు. అతి తక్కువ సమయంలోనే ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించారు. కానీ ఆ తర్వాత చదువుల కోసం సినిమాలకు దూరమై.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. తెలుగు కంటే ఎక్కువగా తమిళ్ సినిమాల్లోనే నటించింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ సినిమాతో ఆమెకు మరింత గుర్తింపు వచ్చింది. ఆమె మరెవరో కాదు.. యువీనా పార్థవి. తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే కోలీవుడ్ స్టార్ హీరోస్ అందరి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసింది. అమాయకపు మాటలు, అల్లరి చేష్టలతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. చదువుల కోసం చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్న యువీనా.. ఇప్పుడిప్పుడే సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుంది. ఒకప్పుడు చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు కథానాయికగా వెండితెరపై సందడి చేస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది యువీనా. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోస్, ట్రెడిషనల్ పిక్స్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు క్రేజీ ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ఒకప్పుడు ఎంతో ముద్దుగా కనిపించిన ఈ అమ్మాయి.. ఇప్పుడు గ్లామర్ ఫోజులతో నెట్టింట అరాచకం సృష్టిస్తోందంటూ కామెంట్స్ చేస్తున్నారు. 2013లో ఇవాన్ ఏ కమల్ సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది యువీనా.

## హైప్‌ను పెంచుతున్న ప్యారడైజ్

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేశారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ హిట్3 సినిమాకోసం ప్రేక్షకులు ఈగర్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. హిట్ సినిమాల సిరీస్ లో ఇప్పటివరకు విడుదలైన రెండు సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు హిట్ 3తో వస్తున్నారు. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ టీజర్ ను విడుదల చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఈ సినిమాలో కనిపించనున్నాడు నాని. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత మరో యాక్షన్ ఎంటర్టైనర్ తో ప్రేక్షకులను పలకరించనున్నాడు. దసరా సినిమాతో మాస్ హీరో ఇమేజ్ సొంతం చేసుకున్నాడు నాని. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ హిట్ గా నిలిచింది. కానీ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా దసరా సినిమా నిలిచింది. ఇక ఇప్పుడు మరోసారి శ్రీకాంత్ తో కలిసి సినిమా చేస్తున్నాడు నాని. ఈ సినిమాకు ది ప్యారడైజ్ అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ ను విడుదల చేశారు. నాని మరోసారి తెలంగాణ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. దసరా సినిమాలో తెలంగా యాసలో మాట్లాడిన నాని ఇప్పుడు మరోసారి తెలంగాణ యాసలో అదరగొట్టనున్నాడు. తాజాగా విడుదల చేసిన వీడియో చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. 'ఇది కడుపు మండిన కాకుల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పోసి పెంచిన ఒక జాతి కథ' అంటూ ఈ వీడియోలో వచ్చిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. అలాగే నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్స్ రానున్నాయి.






## ప్రభాస్ సరసన నటించనున్న భాగ్యశ్రీ బోర్సే

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది కల్కి సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్టు కొట్టాడు డార్లింగ్. ఈ ప్రాజెక్ట్ తర్వాత వరుసగా తన సినిమాలను కంప్లీట్ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొన్ని నెలలుగా వరుస సినిమాల చిత్రీకరణలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తోన్న రాజా సాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తోన్న ప్రేమకథ చిత్రంలో కొత్త అమ్మాయి ఇమాన్వి కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. తర్వలోనే మరో ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నాడు. అసలు విషయానికి వస్తే.. సందీప్ రెడ్డి డైరెక్షన్లో స్పిరిట్ చిత్రంలో నటించనున్నాడు ప్రభాస్. అలాగే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలోనూ ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ సినిమా డిఫరెంట్ గా ఉండనుందని సమాచారం. తాజాగా ఈ మూవీ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ప్రభాస్ సరసన మరో కొత్త హీరోయిన్ నటించనుందట. ఆమె మరెవరో కాదు.. భాగ్య శ్రీ బోర్సే.

## ఎంత రెమ్యునరేషన్ ఇచ్చినా ఆ హీరోతో నటించను



దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. అత్యధిక పారితోషికం తీసుకునే సినీతారలలో ఆమె ఒకరు. నయనతార.. సౌత్ ఇండస్ట్రీని ఏలేసిన అమ్మడు. తెలుగు, తమిళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం తన భర్త, పిల్లలతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే మరోవైపు సినిమాల్లోనూ నటిస్తుంది. ఇదిలా ఉంటే.. నయనతార రూ.100 కోట్లు ఇచ్చిన ఓ హీరోతో నటించనని ముఖం మీదే చెప్పేసిందట. షారుఖ్ ఖాన్ నటించిన జవాన్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఈ సీనియర్ బ్యూటీ, ఆ సినిమాతో సూపర్ డూపర్ హిట్ సాధించింది. ఆ తర్వాత నయనతారకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం కేజీఎఫ్ స్టార్ యష్‌తో కలిసి టాక్సిక్ సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా కోసం పాన్ ఇండియా అభిమానులు ఎదురుచూస్తున్నారు. కానీ ఈ సినిమా షూటింగ్, వివరాలను చాలా గోప్యంగా ఉంచారు. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి నటిస్తున్నారని సమాచారం. మలయాళ గీతు మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార పాత్ర చాలా ముఖ్యమైనదని తెలుస్తోంది. జవాన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నయన్.. ఈ మూవీ తర్వాత తన పారితోషికం మరింత పెంచిందని టాక్. అయితే ఓ హీరోతో మాత్రం రూ.100 కోట్లు నటించనని చెప్పేసిందట. అతడు మరెవరో కాదు.. శరవణన్. ది లెజెండ్ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయమయ్యాడు. 2022లో విడుదలైన ఈ సినిమా అంతగా హిట్ కాలేదు. అయిత తన సినిమాలో నయనతారను కథానాయికగా తీసుకోవాలని చాలా ప్రయత్నాలు చేశాడట. కానీ నయన్ అందుకు ఒప్పుకోలేదు. నయనతారకు బదులుగా, బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా శరవణన్ సరసన హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో దీపికా పదుకొనే, అలియా భట్ అత్యధికంగా పారితోషికం తీసుకుంటున్నారు. కానీ రూ.100 కోట్లు ఇచ్చినా అతడి పక్కన నటించనని నయన్ చెప్పినట్లు వార్తలు నెట్టింట హల్చల్ అవుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు నయన్ స్పందించలేదు.

## బాలయోగికి మంత్రి లోకేశ్ నివాళి

**అమరావతి,మార్చి3( వెలుతురు):**

దేశంలోనే అత్యున్నతమైన లోక్ సభ తొలి దళిత స్పీకర్‌గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టీడీపీ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి అని మంత్రి నారా లోకేశ్ నివాళి అర్పించారు. బాలయోగి వర్థంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అని, సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్ సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం స్పూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయసాధనకు ప్రతి ఒక్కరం పునరంకితం అవుదామని మంత్రి లోకేష్ పిలుపిచ్చారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం**
- **ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం**
- **అసెంబ్లీలో మంత్రి గొట్టిపాటి సమాధానం**



**అమరావతి,మార్చి3( వెలుతురు):**

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ఏపీ బ్జడెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి పలువురు సభ్యుల ప్రశ్నలపై మాట్లాడారు. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశాం. 22 వేల 709 కనెక్షన్‌లు రైతులకు ఇచ్చి వినియోగంలోకి తెచ్చాము. 69 వేల 70 కనెక్షన్‌లు పెండింగ్లో ఉంటే మరో 20 వేలు మంజూరుకు అనుమతి ఇచ్చాము. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్‌లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

## కాంగ్రెస్ హిందూవ్యతిరేక పార్టీ

- **అయోధ్య, కుంభమేళాకు హాజరు కాని నేతలు**
- **విమర్శలు ఎక్కుపెట్టిన బిజెపి**



**న్యూఢిల్లీ,మార్చి3( వెలుతురు):**

కుంభమేళా, అయోధ్య కార్యక్రమానికి కాంగ్రెస్ నేతలు హాజరు కాకపోవడంపై బీజేపీ మరోమారు విమర్శలు గుప్పించంది. బిజెపి, కాంగ్రెస్ మధ్య మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. ప్రధాని మోడీ గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా కాంగ్రెస్‌పై బీజేపీ మాటల దాడి చేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించింది. 2024లో అయోధ్య రామాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరకాలేదు. 2025లో మహా కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు హాజరుకాలేదని.. వాళ్లంతా హిందూ వ్యతిరేకులని బీజేపీ ధ్వజమెత్తింది. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా ఫొటోలు పెట్టి విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ కుటుంబం మొత్తం హిందూ మతాన్ని వ్యతిరేకిస్తుంది. వారు బాబర్ నిర్మించిన మసీదుకు మూడుసార్లు వెళ్లారు కానీ రాముడి ఆలయంలో శ్రీరాముని దర్శనం కోసం వెళ్లలేదు. రాహుల్ గాంధీ తరచుగా రాయ్‌బరేలికి వెళ్తారు. కానీ ఆయన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా జరిగే ప్రదేశానికి వెళ్లలేకపోయారు. ఇది కేవలం 2 గంటల రెండు నిమిషాల 120 కి.మీ. దూరంలో ఉంది' అని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి పేర్కొన్నారు ఇక హిందీ పోస్టులో బీజేపీ మరో విమర్శ చేసింది. 'శతాబ్దాల పోరాటం మరియు నిరీక్షణ తర్వాత అయోధ్యలో ఒక గొప్ప రామాలయం నిర్మించబడింది. మోడీ చేతుల మీదుగా జనవరి 22, 2024న రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ట జరిగింది. కానీ ఆలయ నిర్మాణాన్ని ఎప్పుడూ వ్యతిరేకించే కాంగ్రెస్, రాహుల్ గాంధీ ఆహ్వానం అందుకున్న తర్వాత కూడా వేడుకకు హాజరు కాలేదు. కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును సంతృప్తి పరచుకోవడానికి హిందువుల మనోభావాలను ఎప్పుడూ దెబ్బతీస్తుంది' అని బీజేపీ పేర్కొంది. బీజేపీ విమర్శలను మల్లిఖార్జున ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే ఖండించారు. బీజేపీ వాదన ప్రకారం.. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి వంటి మిత్రపక్షాల నాయకులు కూడా కుంభమేళాకు హాజరుకాలేదు. వీళ్లను కూడా హిందూ వ్యతిరేకులుగా పరిగణించాలా.. అని బీజేపీని ప్రశ్నించారు.

# రాజధానిపై ఇక వడివడిగా అడుగులు

- **అమరావతిపై తాత్సారాంతో విపరీతంగా నష్టం**
- **జగన్ తీరుతో 30 ఏళ్లు వెనక్కి పోయిన ఎపి**



**అమరావతి,మార్చి3( వెలుతురు):**

రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క ఇటుక కూడా వేయలేదు. సరికదా మూడు రాజధానులు అంటూ కాలం గడిపారు. చివరకు రాజధాని రాష్ట్రంగా ఎపి గిలింది. ఈ క్రమంలో ఇప్పుడు మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య కారణంగా అమరావతి పట్టాలకు ఎక్కుతోంది. అమరావతిలో వివిధ పనులు మొదలయ్యాయి. అక్కడ పెరిగిన ముళ్లకంప చెట్లను ఇటీవలే తొలగిచారు. టెండర్లు ఖరారు చేసి పనులను వేంగంగా కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. అద్భుతమైన రాజధానిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. హైదరాబాద్, ముంబై నగరాల సరసన ఉండేలా చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అభివృద్ది 30 ఏళ్లు వెనక్కి పోయింది. అలాగే రాజధాని లేకుండా ఐదేళ్ల పాటు లాక్కు వచ్చారు. ఇంతకన్నా చరిత్రలో అద్భుతం ఉండదు. విభజన తరవాత ఎపికి ఉన్న వనరుల దృష్ట్యా ఎంతో అభివృద్ధికి అవకాశం ఉన్నా.. సిఎం జగన్ వాటిని కాలరాసారు. ఉన్న అవకాశాలను ఉపయోగించుకోలేదు. రాజధాని అంటే ఏ రాస్ట్రానికైనా ఓ తలకాయ లాంటిది. కంప్యూటర్‌కు మదర్ బోర్డు లాంటిది. ఈ సత్యాన్ని విస్మరించి జగన్ అడుగులు వేయడంతో ఎపి అపప్రధను మూటగ్గటుకుంది. చేతికి ఎముక లేదన్నట్లుగా జగన్ డబ్బుల పందేరంతో ఓటు బ్యాంకును సృష్టించుకునే ప్రయత్నంలో అభివృద్దిని విస్మరించారు. చంద్రబాబును విమర్శించడం, విపక్ష నేతలపై కేసులు పెట్టడం ద్వారా జగన్ పురోగమించ లేకపోయారు. తండ్రి వైఎస్‌లో ఉన్న హుందాను కూడా పుణికి పుచ్చుకోలేక పోయారు. గత ప్రభుత్వానికి దూరదృష్టి లేదనడానికి రాజధానిని లేకండా చేయడమేనని వేరుగా చెప్పనక్కరర్లేదు. విశాఖకు రాజధానిని తరలించాలన్న ఆత్రుతతో విలాసవంతమైన భవంతులను నిర్మించుకున్నారు. నిజానికి అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖకు రాజధాని తరలించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. అధికారంలోఎవరు ఉన్నా ప్రజాసంక్షేమం కోరి పాలన చేయాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో ఎపి కూడా 6వేల కోటలను కేటయించింది. ఇక టెండర్లను ఫైనల్ చేయనుంది. నిజానికి... జగన్ సర్కారు అమరావతిని ఎప్పుడో అటకెక్కించింది. మధ్యలో మూడు రాజధానులను తీసుకొచ్చింది. న్యాయ వివాదాల నేపథ్యంలో... మూడు రాజధానుల చట్టాన్ని వెనక్కి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఏపీ రాజధాని అధికారికంగా అమరావతేనని కేంద్రం కూడా గుర్తించింది. ఈ క్రమంలో ఇంతకాలంగా గందరగోళం నడిచింది. మూడు రాజధానులు అంటూ చిచ్చు రేపారు. అమరావతి ముంపు ప్రాంతం కనుక, ఇక్కడ పెద్దగా కట్టడాలు ఏమీ లేవు కనుక, టిడిపి పార్టీ వారి భూములే ఉన్నాయి కనుక అంటూ.. దీరాలు తీస్తూ సమస్యను రాజేసారు. అయోమయ పరిస్థితిని సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం దోబూచులాడడం సరికాదు. జగన్ హయాంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు చేసిన ప్రకటనలతో రాష్ట్ర ప్రజల్లోనూ, భూములిచ్చిన రైతుల్లోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. రాజధానిని నాలుగుచోట్ల చేయాలని మరికొందరు తెరపైకి వచ్చారు. మొత్తంగా గందరగోళానికే జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించవచ్చని 2015 మార్చిలో అమరావతి పర్యటనకు వచ్చిన సమయంలో అప్పటి ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. రాజధానిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని, టిడిపిలో ఉన్న పెద్దలకు లబ్ది కలిగించే విధంగా వ్యవహరించారని, దీనిపై విచారణ జరపాలని ముఖ్యమంత్రి అయ్యాక ఆయన ప్రకటించిన విషయం విదితమే. అప్పటికే రాజధాని అమరావతిలో సుమారు 23 వేల కోట్ల రూపాయల విలువ చేసే పనులు వివిధ దశల్లో వున్నాయి. అమరావతి పరిధిలో టిడిపి నేతలు, ఆ పార్టీ అనుయాయులు కొందరు అప్పట్లో వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారన్న ఆరోపణలు కూడా వైకాపా పార్టీవారు చేస్తూ వచ్చారు. కానీ ఏదీ నిరూపించలేక పోయారు. పరిపాలనా కేంద్రమైన రాజధాని విషయంలో అస్పష్టత మంచిది కాదని కాలం రుజువు చేసింది. దీంతో పెట్టుబడి పెట్టాలనుకున్న వారు వెనక్కి పోయారు. ప్రస్తుతం నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మూడేళ్లలో నగర నిర్మాణం చేస్తామని ప్రకటించింది. ఇది ఎపికి తలమానికం అయ్యేలా చూడాల్సి ఉంది.

# చంద్రబాబు పాలన టిడిపికా...ప్రజలకా

- **లోకేశ్‌ను సిఎం చేసే యత్నంలో బాబు**
- **మండిపడ్డ వైకాపా నేత తాటిపర్తి చంద్రవేఖర్**



**అమరావతి,మార్చి3( వెలుతురు):**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా?.. లేదా ప్రజలందరి కోసం పనిచేస్తారా? అని వైసీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించారు. తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి నిధులు మళ్లిస్తున్నారన్నారని, ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులుపెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మంత్రి నిమ్మల మాటలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారని ఎమ్మెల్యే తాటిపర్తి పేర్కొన్నారు. అమరావతిలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ? 'చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని టీడీపీ నేతలు డబ్బా కొడతారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు కాదు.. విషం చిమ్మే నాయకుడు అన్నట్లుగా చిత్తూరు పర్యటనలో మాట్లాడారు. ఇంత ద్వేషాన్ని కడుపులో పెట్టుకొని బాబు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేస్తారా?. నేను రాజకీయాలు మాత్రమే చేస్తా.. సుపరిపాలన కాదు అన్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. హోంమంత్రి మేము అనుకుంటే వైసీపీ నేతలు రోడ్ల మీద తిరగలేరు అన్నట్లుగా మాట్లాడుతారు. రాగ ద్వేషాలతో సీఎం, హోంమంత్రి మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి కేవలం టీడీపీ నేతల కోసం పనిచేస్తారా? లేక ప్రజలందరి కోసం పనిచేస్తారా అని ప్రశ్నించారు. 'తన కొడుకును సీఎం చేసుకోవటానికి నారా లోకేష్ నియోజకవర్గానికి సీఎం నిధులు మళ్లిస్తున్నారు. ప్రశ్నించిన వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారు. గత వైసీపీ హయంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైస్ జగన్ పథకాలు అందించారు. ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి.. లేకుంటే రాజీనామా చేయాలి. చంద్రబాబు వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించాలి. వెలిగొండ ప్రాజెక్టుపై నిజాలు మాట్లాడే దమ్ము మీకుందా అని అన్నారు. మంత్రి నిమ్మల వెలిగొండ ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కు నిధులు కేటాయింపులు చేయకుండా మాటలతో సరిపెడుతున్నారు. వెలిగొండ కోసం త్వరలో పాదయాత్ర చేస్తా' అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు.

# ట్రాంప్ ప్రకటనతో ఊపు

- **క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు**

**వాషింగ్టన్,మార్చి3( వెలుతురు):**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.26 లక్షల కోట్లును చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. ఈమేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులు ఏర్పాటుచేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్(సోలాన,), ఏడీఏ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిఎ÷–టోలపై ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు. తాజాగా అమెరికా అధ్యక్షుడి ప్రకటన వెలువడిన వెంటనే ఐదు క్రిప్టో కరెన్సీల విలువ దూసుకెళ్లింది. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సిఉంది. ఎక్స్‌ఆర్‌పీ, ఎస్‌వోఎల్, ఏడీఏ విలువ 62శాతం పెరగ్గా.. బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10శాతానికి పైగా ఎగసింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది. ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిఎ÷–టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచివేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే.. క్రిఎ÷–టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటుచేశారు. ఈ సంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు తయారుచేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక గతంలో క్రిఎ÷–టో కంపెనీలపై జరుగుతున్న చాలావరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.

## కాంగ్రెస్ మహిళా కార్యకర్త హిమాని నర్వాల్ హత్య

- **సిట్ దర్యాప్తు వేగవంతం: ఒకరి అరెస్ట్**



**న్యూఢిల్లీ, మార్చి3 ( వెలుతురు):**

కాంగ్రెస్ మహిళా కార్యకర్త హిమాని నర్వాల్ (23) హత్య కేసు తీవ్ర సంచలనం సృష్టించింది. మార్చి 1న రోహ్‌తక్–ఢిల్లీ హైవేలోని సంఎ÷–లా బస్టాండ్ సమీపంలో సూట్‌కేస్‌లో నర్వాల్ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే ఈ కేసు దర్యాప్తు కోసం హర్యానా ప్రభుత్వం..సిట్ ఏర్పాటు చేసింది. ఇక రంగంలోకి దిగిన సిట్ బృందం.. సోమవారం ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఝజ్జర్‌గా గుర్తించారు. నిందితుడు నర్వాల్‌కు పరిచయం ఉన్న వ్యక్తేనని పోలీసులు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు నిందితుడిని.. పోలీస్ కస్టడీ కోరతామని సిట్ తెలిపింది. ఇద్దరి మధ్య వ్యక్తిగత ఘర్షణ ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నర్వాల్.. రోహ్‌తక్‌లోని విజయ్ నగర్‌లో నివసిస్తోంది. శనివారం రోహ్‌తక్ జిల్లాలో సూట్‌కేస్‌లో ఆమె మృతదేహం దొరికింది. శరీరంపై గాయాలు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇదిలా ఉంటే హంతకులను అరెస్ట్ చేసే వరకు దహనం చేయమని బాధితురాలి తల్లి కన్నీటి పర్యంతం అయింది. కాంగ్రెస్‌లో తమ కుమార్తె ఎదుగదలను ఓర్వలేకే ఈ హత్యకు పాల్పడ్డారని బాధితురాలి తల్లి సవిత పేర్కొంది. తమ కుమార్తె.. పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తుందని.. రాహుల్ గాంధీ జోడో యాత్రలో కూడా చురుగ్గా పాల్గొందని గుర్తుచేసింది. పార్టీ కోసం తమ కుమార్తె జీవితం అంకితం చేసిందని ఆవేదన వ్యక్తం చేసింది.

## అయోధ్యలో చెప్పల తొలగింపు సమస్య

**అయోధ్య,మార్చి3( వెలుతురు):**

ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా భక్తుల రద్దీ అయోధ్యను కూడా తాకడంతో స్థానిక నగర పాలికకు గత నెల రోజులుగా గుట్టలుగా పేరుకుపోతున్న చెప్పుల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. ప్రతిరోజూ లక్షల సంఖ్యలో భక్తులు విడిచిపెడుతున్న పాదరక్షల తరలింపునకు అధికారులు ప్రొక్లెయిన్లు, ట్రాలీలను వాడాల్సి వస్తోంది. ఆలయంలోకి రాక, పోకల నిబంధనలు మార్చడమే ఈ సమస్యకు కారణం. ఆలయ ప్రవేశంలో ఉన్న మొదటి గేటు వద్ద భక్తులు చెప్పులు విడిచిపెడతారు. గుడి లోపల దాదాపు అర కిలోమీటరు మేర ఉన్న వృత్తాకార మార్గాల్లో తిరిగి, దర్శనానంతరం మళ్లీ అదే గేటు నుంచి ఇదివరకు బయటకు వెళ్లేవారు. నెల రోజులుగా విపరీతమైన రద్దీ ఉండటంతో 3వ నంబరు గేటు నుంచి బయటకు పంపుతున్నారు. మళ్లీ మొదటి గేటు వద్దకు వచ్చి చెప్పులు తీసుకోవాలంటే అయిదారు కిలోమీటర్లు నడవాలి. దీంతో చాలామంది వట్టికాళ్లతోనే వెళ్లిపోతున్నారు. ఇదే అసలు సమస్యకు కారణమయ్యింది. చెప్పుల కోసం వెనక్కి వచ్చే ఓపిక లేక చాలామంది వెనుదిరిగి పోవడంతో చెప్పులు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. వీటి తొలగింపు సమస్యగా మారింది.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com